ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 11, 2026 | సంపుటి - 22 | సంచిక 110 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

### రివాల్వర్‌తో కాల్చిన దుండగులు



**న్యూఢిల్లీ, నినాదం:**

ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు కాల్చి చంపారు.

2



## దేవాలయంలో నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

### అయోధ్య రామాలయం

క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

## భారత్‌లోకి అక్రమ ప్రవేశానికి యత్నం

### సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్



**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో`నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్లు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం

- నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు



**అమరావతి, నినాదం:**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడిరచారు.

6

## చంద్రబాబు అపరభగీరథుడు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అనంతపురం, నినాదం:**

సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

6

## గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు

### మరోమారు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, నినాదం:**

అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి.

సాంకేతిక విప్లవంలో.. విద్యార్థులు సంసిద్ధులై

## ఏఐలో ప్రపంచస్థాయి గుర్తింపు తేవాలి

- తెలంగాణ స్టార్టప్‌లో బిట్స్ పిలాని విద్యార్థులు భాగస్వామ్యమవ్వాలి
- దేశాభివృద్ధికి టెక్నాలజీని జోడిస్తే విజయాలు సొంతమవుతాయి
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



వివరాలు 12

**జవహర్ నగర్, జనవరి 10 (నినాదం):**

సాంకేతిక విప్లవంలో దేశ ప్రజలు జీవనం సాగిస్తున్నారని విద్యార్థులు నూతన టెక్నాలజీని సృష్టించి పరిపాలన సౌలభ్యం సులువయ్యేలా తయారు చేయాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు బిట్స్ విద్యార్థులు తెలంగాణకు తేవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ లోని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్లో బీజీఎమ్ 2026 సమ్మేళనం చైర్ పర్సన్ సాకూర్ ఆధ్వర్యంలో శనివారం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థుల కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.



యువతను సన్మార్గంలో నడిపించేందుకు

## క్రీడలు దోహదం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కోరుట్ల, జనవరి 10 (నినాదం):**

సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు యువత దృష్టిని క్రీడలవైపు మరలిస్తే శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రికెట్ టోర్నీని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం.సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ లతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు.

2

తెలంగాణలోని ప్రాజెక్టులకు

## ఆర్థిక సాయం చేయండి




- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

2

జర్నలిజానికి వన్నెతెచ్చే

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

- జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం
- జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తాం




- **అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం వాస్తవం కాదు**
- **గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ల మంజూరు**
- ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి
- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం
- 14 జర్నలిస్టు సంఘాలతో నిర్వహించిన సమావేశంలో..
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ప్రెస్ క్లబ్ జర్నల్‌ను ఆవిష్కరించిన మంత్రి

**జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు.**

**హైదరాబాద్, జనవరి 10 (నినాదం):**

జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.

## మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

- అభివృద్ధి.. సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు
- పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పాలేరు, నినాదం:**

''రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్పూర్తిగా ఆశీర్వదించారు.. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం'' అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న

▸▸తరువాయి 2లో..

రెండు సంవత్సరాలుగా

## పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం


2



జగన్‌కు నాగరికత తెలిస్తే

## నదుల గురించి మాట్లాడరు

- **నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది**
- **సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది**
- **గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే**
- **మీడియాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, నినాదం:**

నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

వివరాలు 5

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

- పూర్తిగా ఆగిపోయిన మంటలు
- స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి
- ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు
- బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న
- అధికారులకు అభినందనలు



*డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు.*

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.

## ఆలయంలో నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

**అయోధ్య, నినాదం:**

అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ యువకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్`వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్`వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

## ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

**న్యూఢిల్లీ,జనవరి10(నినాదం):**

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన తెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర`రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడిరచారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## ఇరాన్ సంక్షోభంతో ఎగుమతులపై ప్రభావం

### భారత్ నుంచి నిలిచిపోయిన బాస్మతి రవాణా

న్యూఢిల్లీ : ఇరాన్ లో నెలకొన్న సంక్షోభం భారత బియ్యం ఎగుమతులపై పడిరది. ప్రస్తుతం ఇరాన్ అంతర్యుద్ధంతో ఉడుకుతున్న సంగతి తెలిసిందే. ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్తితి మందగించింది. మరోవైపు అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. దీంతో విదేశీ ఆహారోత్పత్తుల దిగుమతులపై ఇస్తున్న సబ్సిడీని ఇరాన్ ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఇండియా నుంచి ఇరాన్ కు ప్రీమియం బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇరాన్ కు ఎగుమతి చేయాల్సిన బాస్మతి బియ్యం భారత గోడౌన్లలోనే నిలిచిపోయింది. దాదాపు రూ.2,000 కోట్ల విలువైన బియ్యం ఎగుమతులు నిలిచిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో ఇరాన్ నుంచి స్పష్టమైన హామీ ఇస్తేనే బియ్యం ఎగుమతులు సాధ్యమవుతాయి. ఇండియాలో పండే ప్రీమియం బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ కు ఎగుమతి అవుతుంది. పంజాబ్, హరియాణా రాష్ట్రాలు అత్యధికంగా బాస్మతి బియ్యం పండిస్తున్నాయి. ఇటీవలి కాలంలో డాలర్ తో పోలిస్తే ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ అత్యల్ప స్థాయికి పడిపోయింది. దీంతో అక్కడి ప్రభుత్వం ఆహార పదార్థాల దిగుమతులకు ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేసింది. ఇదే సమయంలో ఇండియా.. ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించింది. అయితే, ఇరాన్ మాత్రం ఇండియా నుంచి మెడిసిన్స్, టీ పౌడర్, బాస్మతి రైస్ వంటివి దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇండియా నుంచి అత్యధికంగా బాస్మతి రైస్ దిగుమతి చేసుకునే దేశం ఇండియానే.

# జర్నలిజానికి వన్నె తెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి



మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదనీ అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు. తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని , దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రిగారు స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు.ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

### ప్రెస్ క్లబ్ జర్నల్‌ను ఆవిష్కరించిన మంత్రి

జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ రూపొందించిన ప్రెస్ క్లబ్ జర్నల్ ను మంత్రి సచివాలయంలో శనివారం ఆవిష్కరించారు. తెలుగు ఇంగ్లీష్ భాషల్లో ప్రతినెల ప్రెస్ క్లబ్ జర్నలను రూపొందించడం అభినందనీయమని పొంగులేటి సందర్భంగా ప్రశంసించారు. ఈ జర్నల్లో జర్నలిస్టులకు సంబంధించిన సమకాలిన అంశాలు పొందుపరచడం సంతోషకరమని పొంగులేటి గారు చెప్పారు. ప్రెస్ క్లబ్ నూతన పాలక మండలి ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను రూపొందించామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ విజయ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల మంత్రికి వివరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వివరించారు. జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ జర్నల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రెస్ క్ల బ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు శంకర్ శీగ, ఎన్ . ఉమాదేవి, రచన ముదుంబై, వనం నాగరాజు, అమిత్ బట్టు తదితరులు పాల్గొన్నారు

### మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గారు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి గారు బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ.. తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మాటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని, ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు.

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

**హైదరాబాద్, నినాదం:**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాల పైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

### హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్

హైదరాబాద్ :

ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడిరది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా `లాన్ చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో ప్లలెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్ ఎ`లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్ తో కిటకిటలాడుతున్నాయి.ఎవరైనా ఈ సిరప్ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది. అలాగే సిరప్ వినియోగ సమాచారాన్ని సమీప డ్రగ్ కంట్రోల్ అధికారికి ఇవ్వాలని సూచించింది. పిల్లలకు వాడే సిరప్ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇథిలీన్ `లగైకాల్ వల్ల కిడ్నీ సమస్యలు, న్యూరాలజికల్ డ్యామేజ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు.తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో దేశ వ్యాప్తంగా పిల్లల సిరప్‌లలో ఇలాంటి కలుషితాలు గుర్తిస్తుడడం వల్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## యువతను సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు దోహదం



కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ క్రికెటర్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడం లో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీ ని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాల ని క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. క్రీడలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోరుట్ల. జగిత్యాల క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇటీవల కోరుట్ల క్రీడాకారుల కోసం క్రీడామైదానం కొరకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి క్రీడా మైదానం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జువ్వాడి బ్రదర్స్ కు క్రీడల పట్ల చిత్తశుద్ధి ఇందుకు నిదర్శనం అన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం కొరకు పద ఎకరాల స్థలాన్ని చూపించి స్థలాన్ని మంజూరు చేయించి క్రీడా మైదానం ఏర్పాటు కోసం కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం నూతన పరిచయాలు ఏర్పడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి డిజిపి, పోలీసు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా జగిత్యాలను ఏర్పాటు చేసేందుకు గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం కోరుట్ల నియోజకవర్గ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కోరుట్ల పోలీసుల కృషి అభినందనలు ఏమన్నారు కోరుట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని క్రీడాకారుల కోసం క్రీడా మైదానం కావాలని కోరగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి క్రీడా మైదానం కొరకు స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడా మైదానం అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ తప్పకుండా నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు క్రికెట్ అంటే క్రేజ్ అధికంగా పెరిగిందని అందులో భాగంగానే ఐపీఎల్ మాదిరిగానే కోరుట్లలో కేపీఎల్ టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇటీవల ఐపీఎల్ కు సెలెక్ట్ అయిన అమన్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను కనబడుచుకోవాల న్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు మంజూరు చేయించాలని మంత్రిని జువ్వాడి నర్సింగ రావు కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం చేస్తున్న పోలీసు అధికారులను అభినందించారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయని కోరుట్ల నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీ లున్నాయని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కానుకగా ఇద్దామన్నారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ క్రీడలతో ఉత్సాహం శారీరకద్రత్వం పెరుగుతుందని స్నేహభావం పొందుతుందన్నారు. తాను క్రీడాకారుడిన్నే విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం పెంపొందుతుందని నూతన పరిచయాలు ఏర్పడతాయని తెలిపారు. యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల కేసులతో జీవితాలు అతలాకుతలం అవుతాయని కావున యువత మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ తో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,క్రీడా నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
11 జనవరి 2026


# దాబా ముసుగులో డ్రగ్స్ దందా

## రోడ్డు ప్రక్కన దాబాలో ఏదో తేడాగా కనిపించి.. ఆగి చెక్ చేసిన పోలీసులు షాక్!

**మునుగోడు, జనవరి 10 (నినాదం):**

తెలంగాణలో డ్రగ్స్ కట్టడికి పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్న! మత్తు రాక్షసి కోరలు చూస్తూనే ఉంది. నగరాలు, పట్టణాల నుంచి గ్రామాలకు మత్తు వ్యాపిస్తుంది. తాజాగా నల్గొండ జిల్లా. చిట్యాల మండలంలో డ్రగ్స్ కలకలం లేపింది. దాబా ముసుగులో డ్రగ్స్ దందా నిర్వహిస్తున్న! యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారిపై ఉత్తరా ఖండ్ రాష్ట్రానికి చెందిన, గుర్మీత్ సింగ్ దాబా నిర్వహిస్తున్నాడు. నిర్వహిస్తున్న, దాబా అంతగా లాభాలు రాకపోవడం వలన అడ్డదారులో వెళ్తూ దాబా ముసుగులో, డ్రగ్స్ దంద కొనసాగిస్తున్నాడు. ఉత్తర భారతదేశం నుండి వచ్చే వాహనాల ద్వారా ఓపిఎం పాపి హస్క్ పౌడర్ ను కొనుగోలు చేసి, స్థానికంగా లారీ డ్రైవర్లకు డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి విక్రయిస్తూ, సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ విషయం ఈగల్ టీంకు తెలియడంతో చిట్యాల పోలీసులతో కలిసి సంయుక్తంగా, దాబాను దాడి చేశారు.



పోలీసుల తనిఖీలు డ్రగ్స్ బయటపడ్డాయి. దాబా నిర్వాకుడు నుండి పెద్ద ఎత్తున వివిధ రకాల డ్రగ్స్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఓపియం పాపి హస్క్ అనే మాదక ద్రవ్యానికి చెందిన, పౌడర్, కిలో 1800 రూపాయలు చొప్పున గుర్మీత్ సింగ్ కోనుగోలు చేసి లారీ డ్రైవర్లకు 6000 చొప్పున అమ్మేవారని పోలీసులు తెలిపారు. మొత్తం 20 కిలోల ఓపియం పాపి హస్క్ పౌడర్ ను కొనుగోలు చేసినట్లు విచారణలో నిందితుడు అంగీకరించారని, పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసుకుని ఈ మారక ద్రవ్యాన్నికి చెందిన ఫౌండర్ ఎ ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నాడో అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి తెలిపారు.



## ఫండస్ హై స్కూల్‌లో 37వ జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమం

**కరీంనగర్, జనవరి 10(నినాదం)**

కాశ్మీర్ గడ్డ లోని ఫండస్ హై స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం 37వ జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి వెంకటరమణ, టూటౌన్ సిఐ సృజన్ రెడ్డి, మాజీ మేయర్ బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు, కరీంనగర డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అశోక్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ శ్రీదేవి–చంద్రమౌళి, ఫండస్ స్కూల్ యజమాన్యం పద్మజ–ప్రభాకర్ రెడ్డి,శశాంక్ రెడ్డి,సిబ్బంది,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు..హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో దాసరి రాజ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు,చేసిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దంపతులు.తదితరులు ఉన్నారు.



## ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంగ రమేష్

**వెల్గటూర్,జనవరి10(నినాదం న్యూస్):**

ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రాజారాం పల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ను శనివారం మండల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం రాజారాం పల్లి గ్రామంలోని జెపిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎండపల్లి మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల సమావేశంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా సంగ రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సర్పంచులు తాటిపర్తి రాజమ్మ శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,కొంగల జగదీశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మారం సునీత జెలేందర్ రెడ్డి,కాంధికట్ల అమృత రాజేష్, కోడిపేల్లి కొమురమ్మ శ్రీనివాస్, బాలసాని శారద మల్లేశం గౌడ్, సింగిరెడ్డి లింగారెడ్డి, దర్శనల నరేష్, పడిదం లావణ్య మొగిలి, ఆవుల మమత తిరుపతి, గంధం భాస్కర్, బిడ్డల ప్రవీణ్ లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంగ రమేష్ యాదవ్ ను మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంగ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎండపెల్లి మండలంలో ఉన్న 15 గ్రామాల సర్పంచుల గ్రామాల్లో ఉన్న సమస్యల కోసం,అభివృద్ధి కోసం పాటు పడుతానని హామీ ఇచ్చారు.దీనికి సహకరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ ఎంపీపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావుకు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,మద్దెల గోపాల్ రెడ్డికి.తన ఎన్నికకు సహకరించిన సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## శివాలయ అర్చకులకు ఘన సన్మానం

### హాజరైన భక్తులు

**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం):**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివా లయం అర్చకులువల్లకొండమతం మహేష్మని వా రం తో 2 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా శివాలయం ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయ ణ పాలక మండలి సభ్యులు ఘన సన్మానం చేసి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.2 సంవత్సరాల అర్చక బాధ్యతల మార్పిడిలో భాగంగా ఇదే సం దర్భంలో వల్లకొండ మతం రమేష్ అర్చకులుగా బాధ్యతలు తీసుకుంటున్న వారికి హార్థిక శుభాభి నందనలు తెలియజేసి ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పాలక మండలి సభ్యులు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు సామల హరికృష్ణ,తహసిల్దార్ (ఏవో కలెక్టరేట్) బండి ప్రకాష్ తోపాటు భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొని ఇద్దరు పూజారులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం (ఏవో కలెక్టరేట్) బండి ప్రకాష్ ను భక్తబృందం ఘనంగా సన్మానించారు.




## ధైర్యపురి తండాలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

**చింతపల్లి, జనవరి 10 (నినాదం)**

మండల కేంద్రంలోని డాక్టర్ అలుక జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ కే. వాసు రామ్ ఆధ్వర్యంలో మండలంలోని ధైర్యపురితండాలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరం ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు శనివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరణమంతా పూర్తిగా చదును చేశారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంతంలో పరిసరాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌కు స్వాగతం పలికిన ప్రణవ్

**జమ్మికుంట జనవరి 10 (నినాదం)**

టి.పి.సి.సి. ఎస్.సి.సెల్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులై మొట్టమొదటిసారి కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకీ స్వాగతం పలికి,శాలవతో సన్మానం చేసిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ .ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పుల్లూరు (బండ) జాతర మహోత్సవ ఆహ్వానం

**సిద్దిపేట జనవరి 10,(నినాదం):**

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఈ నెల 17 వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో పుల్లూరు (బండ) జాతర మహోత్సవానికి ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ని జాతర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచం లత వెంకట్ యాదవ్, ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, వార్డు మెంబర్లు యోగేష్ కుమార్ కుంచం నాగరాజ్ శ్రీనివాస్ యాదగిరి శంకర్ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ స్రవంతి రమేష్

**చింతపల్లి, జనవరి 10 (నినాదం)**

మండలంలోని హోమంతాలపల్లి గ్రామ సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ శనివారం గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని హోమంతాలపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలోని శ్రీ పెరుమాళ్ళ స్వామి వారికి పండుగ రోజున పలహారపు బండ్లను తీసుకురావడం ఆనవాయితీగా వస్తుంది. దాంతో సర్పంచ్ స్రవంతి రమేష్ శ్రీ పెరుమాళ్ళ స్వామివారి ఆలయ ప్రాంగణమంతా జెసిబి లతో పిచ్చిముక్కలను తొలగించి, శుభ్రపరిచే కార్యక్రమాన్ని దగ్గరుండి చేయించారు.



అదేవిధంగా గ్రామంలో మంచినీటి పైపు లైన్ల లో లీకేజీలను మరమ్మత్తు చేయించారు. గ్రామంలోని మురికి కాలువలతో పాటు వీధులను శుభలపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ స్రవంతి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## వెన్నెముకకు అందుబాటులోకి అత్యాధునిక ఎండోస్కోపిక్ సర్జరీ

### వెన్నెముక సర్జరీకి భయపడాల్సిన పనిలేదు... మెడికవర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి

**కరీంనగర్, జనవరి 10(నినాదం)**

వెన్నెముక సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని.. సర్జరీలకు భయపడాల్సిన పనిలేదని మెడికవర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పైన్ సర్జరీలపై వివరించారు. నడుం నొప్పి వచ్చిన ప్రారంభంలోనే స్పైన్ సర్జరీ చేయించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. గతంలో మాదిరిగా స్పైన్ ఓపెన్ సర్జరీలు లేవని, ఉత్తర తెలంగాణలోనే మొదటి సారిగా మెడికవర్‌లో అత్యాధునిక ఎండోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి రావడంతో కీ హోల్‌తో తక్కువ సమయంలో ఖచ్చితత్వంతో సర్జరీ పూర్తవుతుందన్నారు. ఒకటి రెండు రోజుల్లోనే పేషెంట్ రికవరీ ఉంటుందని, సాధారణంగా అన్ని పనులు చేసుకునే వీలు కలుగుతుందన్నారు. ఈ సర్జరీతో మజిల్ డ్యామేజ్, బోన్ రిమూవల్ చాలా తక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు, కూలీ పనులు చేసుకునే వారికి డిస్క్‌పై ఒత్తిడి పెరిగి లోబ్యాక్ పెయిన్‌తో బాధపడు తుంటారని కీ హోల్ సర్జరీ వీరికి ఎంతో మేలు చేస్తుందన్నారు. తిరిగి యధావిధిగా పనులు చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. నడుం నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా నిపుణులైన వైద్యులు, ఎండోస్కోపిక్ సర్జరీలు అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో సర్జరీ చేయించుకుంటే త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపవచ్చన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ పల్లవి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఎస్సి సెల్ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికిన మహిళ నేతలు

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం)**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన నాయకుడు మానకొండూరు శాసనసభ్యులు టీపీసీసీ ఎస్ సి సెల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి. మొదటిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా మనకొండూరు నియోజకవర్గం అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి , కరీంనగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్న రజిత రెడ్డి, హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్



అధ్యక్షురాలు యేముల పుష్పలత, ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, శంకర పట్నం బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సొల్లు సునీత, రాజేశ్వరి, స్వప్న, దేవేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నాటి నుంచి నేటి వరకు పేదల పక్షమే సిపిఐ

### జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**కోదాడ,జనవరి 10(నినాదం):**

భూమి ,భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నాటినుండి నేటి వరకు వందేళ్లుగా సిపిఐ మనుగడ సాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో శనివారం జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు.

## బాధితుల పక్షాన కోర్టులో కౌంటర్ కేసు

**కోదాడ,జనవరి10(నినాదం):**

కోదాడ పట్టణంలోని సాయిబాబా థియేటర్ లో చెరువును ఆక్రమించారంటూ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు 372 మందికి నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే... ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న బాధితులకు భరోసా ఇస్తూ పట్టణానికి చెందిన అడ్వకేట్ కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... నోటీసులు అందుకున్న వారు ఏటువంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం కౌంటర్ కేసు వేయనున్నట్లుగా తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిజెపిలో చేరిక

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం):**

నిర్మల్ పట్టణ వెంకటాద్రిపేట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుముల శ్రవణ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల్ నిర్మల్ పట్టణంలో కాషాయ జెండా ఎగరేసే విధంగా ప్రతీ ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా BJYM అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ బీజేపీ నాయకులు కూన శివకుమార్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):**

తొగుట మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ గాంధారి లతా నరేందర్ రెడ్డి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 50కు పైగా జట్లు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.20,000 లను ప్రకటించగా, రెండో బహుమతిగా రూ.10,000 ప్రకటించారు. ప్రతి మ్యాచ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**సిద్దిపేట, జనవరి 10 (నినాదం)**

జనవరి 18న జరగనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రద్ధానందం ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యక్రమ ఏర్పాట్ల పై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో విష్ణుమూర్తి సార్, జి. బాలకిషన్ సార్, వై. రమేష్, బి. పవన్ కుమార్, పి. వేణుగోపాల్, బి. బిక్షపతి, పి. బ్రహ్మానందం, మాన్సూర్ అహ్మద్ సార్, ఎన్. అంజలి, వి. రమాశ్రీ, డా. ఎస్. సువర్ణదేవి, ఎం. సౌజన్య, నాగరాణి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికీ తగిన బాధ్యతలు కేటాయించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని డా. శ్రద్ధానందం సూచించారు. జనవరి 18న జరగనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
11 జనవరి 2026





## చామన పల్లిలో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట

**ధర్మారం జనవరి 9 (నినాదం)**

ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల అనుసారం ఈరోజు మండలంలోని చామనపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులు, గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అన్ని వార్డుల్లో తిరిగి అవసరమైన చోట నూతన స్తంభాలు మరియు లూసు కనెక్షన్ ఉన్నచోట స్తంభాలు సమాచారం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అధికారులు సిద్ధంగా ఉన్నారని మహిపాల్ రెడ్డి కిలవనపర్తి సెక్షన్ స్టాప్ తో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి నాగరాజు సర్పంచ్ తీగుళ్ల కవిత సతీష్ రెడ్డి వార్డు సభ్యులు బుస రాజుల శ్రీను మందపల్లి సాయిరాం రాపల్లి శ్రీకాంత్, హారిక, అంజి, నిట్టు లక్ష్మి రాయలింగు దాసరి సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## సాహితీ పరిమళాలు వెదజల్లిన అష్టావధానం

**ధర్మపురి ప్రతినిధి జనవరి 10 ( నినాదం)**

ధర్మపురి సాహితీ మిత్రబృందం , ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శేషప్ప కళావేదిక పై శనివారం నిర్వహించిన అష్టావధానం సాహితీ పరిమళాన్ని వెదజల్లింది. ఆసిఫాబాద్ కవుల సంగం వ్యవస్థాపక అధ్యక్షులు, గిరిజన ఆశ్రమ పాఠశాల, వాంకిడి ప్రధానాచార్యులు, ప్రముఖ అవధాని, కవి పండితులు మాడుగుల నారాయణమూర్తి అష్టావధానం సాహితీ లోకాన్ని విశేషంగా ఆకట్టుకుంది. అనాదిగా ధర్మపురి క్షేత్రం వేద పండితులకు తెలుగు సాహిత్యం పండితులకు నెలవు . సాయంకాల సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు కవులు భాషాభిమానులు సాహిత్యాభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ అష్టావధాన కార్యక్రమానికి కొరిడె విశ్వనాథ శర్మ అధ్యక్షత వహించగా పృచ్ఛకులు గా ఎనిమిది మంది తెలుగు కవులు పాల్గొన్నారు నిషిద్ధాక్షరి పృచ్ఛకునిగా సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, సమస్య పృచ్ఛకునిగా బక్కశెట్టి మల్లేశం, దత్తపది పృచ్ఛకులుగా జన్మంచి నర్సయ్య, వ్యస్తాక్షరి పృచ్ఛకులుగా పెండ్యాల చంద్రశేఖర్ , అప్రస్తుత ప్రసంగ పృచ్ఛకులుగా పెండ్యాల మహేందర్, పురాణపఠన పృచ్ఛకులు గా – శ్రీమతి పణతుల వరలక్ష్మి, ఆశువు పృచ్ఛకులుగా డా. గొల్లపెల్లి గణేశ్, వర్ణన పృచ్ఛకులుగా గాజుల మహేందర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వాన కర్తగా గుండి రాంకుమార్ సంచాలకులుగా బోగ శివప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రతి నాయకుడు, కార్యకర్త ఐక్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి కి శుభాకాంక్షలు

**మహేశ్వరం, జనవరి 10 ( నినాదం)**

అందరి సహకారంతోనే పార్టీని బలోపేతనానికి ప్రతి నాయకుడు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మహేశ్వరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆర్కే పురం ఎన్టీఆర్ నగర్ డివిజన్ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశంలో అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురంలో నూతనంగా ఏర్పాటైన జీహెచ్ఎంసీ ఎన్టీఆర్ నగర్ – ఆర్కే పురం డివిజన్ ముఖ్య నేతలతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సమిష్టిగా పోరాడి ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మూరుకుంట్ల అరవింద్ శర్మ, జిల్లెల్ల కృష్ణ, నాగేష్, సాజిత్, ఆర్కే పురం ఎన్టీఆర్ నగర్ డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కాసారపు బాలాగైడ్

**ధర్మపురి జనవరి 10 ( నినాదం)**

ధర్మపురి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడుగా నేరేళ్ల గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ ఏకగ్రీవంగ్ ఎన్నికయ్యారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మండల సర్పంచ్ ల సమావేశం నిర్వహించారు. సర్పంచ్ లు అందరూ కలిసి బాలాగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలాగౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం మరియు సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన భట్ల దినేష్ మరియు ఉపాధ్యక్షులు వేముల రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాలగౌడ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మపురి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడుగా తనకు ఎన్నికకు మద్దతు తెలిపిన ధర్మపురి మండల సర్పంచ్ లకు అందరికి బాలాగౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించండి

## ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: ధర్మపురి పోలీసుల సూచన

**ధర్మపురి, జనవరి 10 ( నినాదం)**

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమని ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్ఐ జి. మహేష్ అన్నారు సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ రోజుల్లో వీధుల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారని ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు . ఊరికి వెళ్లే వారు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలన్నారు..చోరీల నియంత్రణకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా నేరాలను అదుపు చేయడం సాధ్యమవు



తుందని అన్నారు. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసేతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ధర్మపురి పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసులకు సహకరించాలని కోరారు.

**దొంగతనాలు జరగకుండా ముందస్తు పోలీస్ శాఖ వారి సూచనలు**

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.

ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.

విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.

బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.

ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి.

అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.

మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి.

ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమార్చుకోవాలి.

చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.

ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే వారిని నమ్మవద్దని చెప్పాలని పోలీసులు పలు సూచనలు చేశారు.



## మండల కేంద్రంలో పిచ్చి చెట్ల తొలగింపు

### పాల్గొన్న బీజేపీ నాయకులు

**చింతపల్లి, జనవరి 10 ( నినాదం)**

మండల కేంద్రంలోని 7వ వార్డులో దారి లేకుండా పిచ్చి చెట్లు గుబురుగా పెరిగి రహదారి మూసుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయాన్ని గుర్తించి మండల బీజేపీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో శనివారం డోజర్ తో శుబ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివర్ల రమేష్ ,వార్డు సభ్యులు జక్కుల రమేష్ , సోమరాజు మౌనిక ప్రదీప్ , కడారి కృష్ణ , నాగరాజు తదితరులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ప్రతి రైతుకు చేరాలి

### రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి డి. ఉషారాణి

**మహేశ్వరం జనవరి 10 (నినాదం)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతు పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు చేయబడుతున్న పథకాలకు లబ్ధి పొందడానికి కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు రిజిస్ట్రేషన్) నమోదు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి (డిస్ట్రిక్ అగ్రికల్చర్ ఆఫీసర్) డి. ఉషారాణి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల వ్యాప్తంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న రైతు రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి డి. ఉషారాణి ఆధ్వర్యంలో కందుకూరు మండలం పరిధిలోని కందుకూర్, మీర్ ఖాన్ పెట్, నిదునూరు నేదునూరు మరియు పులిమామిడి గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏ ఈ ఓ) చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో వివిధ పథకాల గురించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుండి రైతులకు అమలు చేయబడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క రైతు కచ్చితంగా ఫార్మార్ రిజిస్ట్రీ నమోదును కచ్చితంగా చేయించుకోవాలని, భవిష్యత్తులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే అన్ని పథకాలకు ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క రైతు పట్టాదారు పాసు బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని మీ గ్రామంలోని రైతు వేదిక లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి రైతు రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎల్. రాజు, డి. రాఘవేంద్ర చారి ,ఎండి. సమీయుద్దీన్, జె. శ్రీ హరి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు మండలం వ్యవసాయ శాఖ కందుకూరు మండలం పరిధిలోని పలు గ్రామం సన్నకారు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మేరు సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి



### 12న నామినేషన్ల ఉపసంహరణ 18న జిల్లా కార్యవర్గ ఎన్నికలు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా మేరు సంఘం ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ప్రక్రియ శనివారం ముగిసింది. ఈ నెల 9,10వ తేదిల్లో నామినేషన్లు స్వీకరించారు. ఈ నెల 11న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంది. శనివారం వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు సింగిల్ డిజిట్ నామినేషన్లు దాఖలు కావడంతో ప్రధాన కార్యదర్శిగా దర్భాసు శ్యాం, కోశాధికారి కొక్కు రాజేశ్వర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు సంగ సత్యవ్రత్, బుర్రసాయిబాబా, రాయల్ వార్ లక్ష్మీకాంత్, యెన్ను సూర్యప్రకాష్ లు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా సోమ హనుమంతురావు, గట్ల సురేష్ లు నామినేషన్లు వేయగా ఉపాధ్యక్షులుగా కొట్టూర్ చంద్రకాంత్ దీకొండ సుధీర్, కొట్టూర్ శ్రీనివాస్ లు నామినేషన్లు వేశారు. సంయుక్త కార్యదర్శులుగా తాళ్ళ నర్సింలు (రిటైర్డ్ ఎస్సై), గట్ల నరేందర్(గడ్డం), నరేందర్ (బోధన్)లు నామినేషన్లు వేశారు. ఈ నెల 12న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ నెల 13 నుంచి 17 వరకు అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 18న జిల్లా మేరు సంఘంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కంపు జరిపి తుది ఫలితాలు ప్రకటిస్తారని ఎన్నికల అధికారులు వెల్లడించారు.



## కంప చెట్లను తొలగించిన సర్పంచ్ బంగారయ్య

**వనపర్తి ప్రతినిధి, జనవరి 10 (నినాదం)**

గోపాల్ పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య రోడ్లకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు, ముళ్ళ పొదలను జెసిబి సహాయంతో తొలగించారు. ఎంతోకాలంగా గ్రామంలో ఇంటర్నల్ రోడ్లకు రెండువైపులా ముళ్ళపొదలు, చెత్తాచెదారం ఉండడంతో ప్రజలు విష సర్పాల బారిన పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన గురగాళ్ల బంగారయ్య జెసిబి ఏర్పాటు చేసి రోడ్లకు రెండు వైపులా ఉన్న చెట్లను, ముళ్ళ కంచెను తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. దీంతో గ్రామస్థులు విష సర్పాల బారిన పడకుండా ఉండేందుకు, చిన్నారులు, వృద్ధులు రోడ్లపై ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు సర్పంచ్ శ్రీకారం చుట్టినట్లయింది. ఇంతకాలం గ్రామస్తులు మురికి తుమ్మ చెట్లు, ముళ్ళపొదలు రోడ్లపై ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. ఇది గుర్తించిన సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య జెసిబి సహాయంతో రోడ్లు శుభ్రం చేయడంతో గ్రామస్తులు సర్పంచును అభినందిస్తున్నారు





## ఉపసర్పంచ్ పొన్నం మణి కాంత్ గౌడ్‌ను సన్మానించిన బిజెపి శ్రేణులు

**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం):**

బీజేవైఎం నాయకులు పొన్నం మణికాంత్ గౌడ్ సుల్తానాబాద్ మండలం నారాయణ రావు పల్లి ఉపసర్పంచ్ గా గెలుపొందగావారిని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షు డు కందుల శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలో గెలుపొందిన బిజెపి శ్రేణులు గట్టెపల్లివార్డు సభ్యుడు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్ని, బీజేవైఎం మండల అధ్యక్షులుగా నియామకమైన కొమ్మిడి రాజేందర్ రెడ్డిని, మహిళా మోర్చా మండల అ ధ్యక్షురాలిగా నియామ కమైన మల్కాభాగ్యలక్ష్మి లను ఘన సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కందునూరి కుమార్, శేఖర్ మాస్టర్, ఎల్లయ్య తదితరులు పా ల్గొన్నారు.



## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్

**మిర్యాలగూడ జనవరి 10 (నినాదం):**

రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) చేసుకోవాలని ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్ సూచించారు శనివారంమిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం, తుంగపాడు, శ్రీనివాస్ నగర్ మరియు మిర్యాలగూడ రైతు వేదికలలో రైతులకు పి యం – కిసాన్ రిజిస్ట్రీ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని, అందువల్ల రైతు సోదరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లబ్ధి పొందాలంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇవో షఫీ, సంబంధిత సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## చిన్నగొల్లగూడెంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ





**దమ్మపేట, జనవరి 10 (నినాదం):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద గ్రామ సర్పంచ్ యాట్ల రాందాస్, ఉప సర్పంచ్ ముత్తిని రామకృష్ణ, కాంగ్రెస్ నాయకుల గుర్రం మల్లయ్య, ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు శనివారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ
# నీకు ఎంత కష్టం!
### 10 నెలలుగా గదిలోనే నరకయాతన



**కోదాడ,జనవరి10(నినాదం):**
నవ మాసాలు మోసి అల్లారుముద్దుగా పెంచి ఉన్న ఆస్తిని తెగ నమ్మి రెండంతస్తుల భవనం నిర్మించి కొడుకుకు కట్టబెడితే కన్న పేగు బంధాన్ని మరచి కన్నతల్లిని తన కుమారుడి భార్య కొడుకు కోడలు చిత్రహింసలు పాలు చేసిన అమానవీయ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది.. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గుంటూరు జిల్లా సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన ముక్కన శ్రీనివాసరెడ్డి గత పది సంవత్సరాల క్రితం కోదాడలో స్థిరపడి ఖమ్మం జిల్లా ముదిగొండలో గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు.. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఆయన తండ్రి తల్లి అన్నపూర్ణమ్మ తమ సొంత గ్రామంలోని ఆస్తులను అమ్మి రెండు కోట్ల రూపాయలతో కోదాడలోక దుపుతీపితో కొడుకు శ్రీనివాసరెడ్డికి రెండు అంతస్తుల భవనం నిర్మించి ఇచ్చారు... అయితే రెండు సంవత్సరాల క్రితం భర్త కన్ను కన్నుమూయడంతో అన్నపూర్ణమ్మ కొడుకు దగ్గరే జీవనం సాగిస్తుంది.. ఈ పరిణామం లో తన కుటుంబానికి తల్లి అన్నపూర్ణమ్మ చేతబడి చేయించిందని భార్యా కొడుకు కోడలు భూత వైద్యుని పిలిచి పూజలు చేయిస్తున్నారు .. అన్నపూర్ణమే చేతబడి చేయించిందనిశ్రీనివాసరెడ్డి భార్య కొడుకు కోడలు పది నెలల నుంచి ముసలమ్మను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారు.. దీంతోపాటు ప్రతిరోజు కిటికీ నుంచి అన్నం పెట్టేవారు.... ఈ పరిస్థితిలో శనివారం సదరు ఇంటి గది కిటికీ నుంచి కేకలు వినపడడం స్థానికులు గమనించారు.. తీరా వెళ్లి చూడగా అన్నపూర్ణమ్మ ఆవేదనతో ప్రతిరోజు కోడలు మనవడు మనవరాలు నరకయాతన చూపిస్తున్నారని చిత్రహింసలు పెడుతున్నారని రక్షించండి అని వేడుకుంది.. ఇది గమనించిన ఆమె కోడలు మనవడు మనవరాలు. తమ ఇంట్లోకి రావడానికి వీలులేదని అడ్డుపడడంతో స్థానికులకు వారితో కొద్దిసేపు వాదన పెట్టుకోవడంతో చేసేది లేక స్థానికులు పోలీసులకు ఫోన్ చేశారు.. . శ్రీనివాసరెడ్డి ఆయన కొడుకు కోడలు భార్యపై పట్టణ పోలీసులుకేసు నమోదు చేశారు.. కాగా గత పది నెలల నుండి చేతబడిన పంతో తనను కోడలు మనవడు మనవరాలు చిత్రహింసలు పెడుతున్నారని తనకునెల వారి వచ్చే 38 వేల పెన్షన్ వాళ్లే తీసుకుంటున్నారని విలేకరుల ఎదుట అన్నపూర్ణమ్మ కన్నీటి పర్యంతరమైంది.. వారి నుండి తనను కాపాడాలని వేడుకోవడం స్థానికులను కంటతడి పెట్టించింది.

## దీర్ఘకాలిక రోగాలను
# ఆయుర్వేదం వైద్యంతో దూరం

**చింతపల్లి, జనవరి 10 (నినాదం):**
దీర్ఘకాలిక రోగాలను ఆయుర్వేద వైద్యంతో నయం చేయవచ్చని డాక్టర్ ఇందిరా తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణలో ప్రతి మాసంలో మొదటి గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు తడకమళ్ల శ్రీనివాస్, వైద్య సిబ్బంది రాములు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చని అడవి అందాలతో
# పర్యాటకులకు స్వాగతం
### ఆరోగ్యవంతమైన పర్యటనలకు కేంద్ర బిందువుగా ములుగు జిల్లా



- మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్లాస్టిక్ రహిత మేడారం వనదేవతల జాతరగా జరుపుకోవాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు)(నినాదం):**
పచ్చటి అడవి అందాలతో ములుగు జిల్లా పర్యాటకులకు స్వాగతం పలుకుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం పరిధిలోని జలగలంచ వాగు ప్రాంతంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చని అడవి అందాల వ్యూపాయింట్ ను ఆమె ప్రారంబించారు. పర్యాటకులు ఎక్కడికో వెళ్ళి పర్యటించి పట్టణ ప్రాంతాల్లో కలుషిత వాతావరణంలో గడిపే బదులు, ములుగు జిల్లా పచ్చని అడవి అందాల పర్యాటక ప్రదేశంలో కుటుంబ సమేతంగా సరదాగా గడుపుతూ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుకుంటూ ఆరోగ్యవంతమైన పర్యటనలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా మారిందన్నారు. ములుగు జిల్లాలో బొగత జలపాతం ఎంతోమంది పర్యాటకులను ఆకర్షిస్తూ చాలా ప్రాంతాల ప్రజలు వస్తు వెళుతున్నారు. గత సంవ త్సరం పస్రా తాడ్వాయి మద్యలో జలగలంచ వాగు వద్ద బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ప్రారంభించామని, ఇటీవలే తాడ్వాయి హట్స్ వద్ద సఫారీ కూడా అడవి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అదే విధంగా ఈ రోజు జలగలంచ వద్ద అడవి అందాలు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఊటీ, కొడైకెనాల్ లాంటి పర్యాటక ప్రాంతాలకు దీటుగా మన అడవి అందాలు ఉంటాయని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారు, సరదా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో సరదాగా గడపడానికి ములుగు జిల్లా ప్రకృతి అందాల తరపున రాష్ట్ర మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, డి ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

వన దేవతల సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ



నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి ఆమె దర్శించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క ఆలయ ప్రాంగణ అభివృద్ధి పను లను, ఫ్లోరింగ్ పనులను, క్యూ లైన్ షెడ్స్ నిర్మాణాలను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. సెలవు దినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి ఇబ్బం దులు లేకుండా దర్శనం కలిగే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం చేయడం జరుగుతుందని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులతో ఆకర్షవంతంగా కనిపించడం కోసం నూతన ఆధునిక విద్యుత్ దీపాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ పూజారులు, గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ రహిత మేడారం వనదేవత జాతర జరుపుకోవాలే**

ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో




రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలను జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి అనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి, వేడి ఆహారం తీసుకోవద్దన్నారు. దానివల్ల జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి, భూమి నీరు ను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ , ఏ.ఎస్.ఆర్ సేవా స్వ చ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్,రవికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## మార్కెట్

### ఐటెల్ నుంచి బడ్జెట్ స్మార్ట్ ఫోన్ జినో 20 మ్యాక్స్ విడుదల..




హాంకాంగ్ కు చెందిన ఐటెల్ సంస్థ ఇండియాలో బడ్జెట్ స్మార్ట్ ఫోన్లను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సంస్థ నుంచి ఐటెల్ జీనో 20 మ్యాక్స్ పేరుతో 4జీ బడ్జెట్ స్మార్ట్ ఫోన్ ను లాంచ్ చేసింది. తక్కువ ధరలో ఒక స్మార్ట్ ఫోన్ కావాలనుకునేవారికి ఇది బాగా సరిపోతుంది. ఇది ఎంట్రీ లెవెల్ స్మార్ట్ ఫోన్. ఐటెల్ జీనో 20 మ్యాక్స్ ఫీచర్లు.. 6.6 అంగుళాల హెచ్డీ+ఐపీఎస్ డిస్ ప్లే, 90 హెర్జ్ రిఫ్రెష్ రేట్, 3జీబీ+64జీబీ, 4జీబీ+64జీబీ, ఎక్స్ పాండబుల్ అప్ టు 8జీబీ ర్యామ్, యునిసాక్ టీ7,100 చిప్ సెట్ 13 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 15 వాట్స్ ఛార్జింగ్ సపోర్ట్, 10 వాట్స్ ఛార్జర్ ఇన్ బాక్స్, డైనమిక్ బార్, ఐపీ 54 రేటింగ్, ఎంఐఎల్-ఎస్టీడీ 810 హెచ్ మిలిటరీ గ్రేడ్ డ్యురబిలిటీ, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్, ఫేస్ అన్ లాక్ ఫీచర్, డీటీఎస్ సౌండ్ వంటి ఫీచర్లున్నాయి. అరోరా బ్లూ, స్పేస్ టైటానియం, స్టార్లిట్ బ్లాక్ ధరల్లో లభిస్తుంది. వీటి ధరలు రూ.5,799, రూ.6,169.

# సంక్రాంతికి ఊరెళ్లే వారూ అప్రమత్తంగా ఉండండి
### జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి సూచన

**వనపర్తి ప్రతినిధి, జనవరి 10(నినాదం):**
సంక్రాంతికి ఊరు వెళ్ళే వారూ అప్రమత్తంగా ఉండాలని, పండగ సెలవులే దొంగలకు అవకాశమని ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండటంతో చాలా మంది కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. పండుగల సమయంలో చోరీలు, ఆస్తి నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రివేళల్లో గస్తీ పెంచామని తెలిపారు. అయితే పోలీసుల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత కూడా అత్యంత కీలకమని ఎస్పీ స్పష్టం చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీస్ స్టేషన్కు తెలపాలని, మీరు ఇంట్లో లేని సమయంలో ఇల్లు గమనించేందుకు నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని కోరాలని పేర్కొన్నారు. కాలనీలు, ఇళ్లు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో వదిలివేయరాదని, వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని, రోడ్లపై నిలుపరాదని చెప్పారు. బీరువా తాళాలను ఇంట్లో వదిలి వెళ్లకుండా వెంట తీసుకెళ్లాలని, ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైటు వెలిగేలా ఉంచాలని సూచించారు.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చేలా చూడాలని, టైమర్ లైట్లు, మోషన్ సెన్సర్ లైట్ల వినియోగం చాలా ఉపయుక్తమని అన్నారు.చెత్త, న్యూస్ పేపర్లు,



పాల ప్యాకెట్లు ఇంటి ముందు పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన ఆభరణాలు, నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని, బ్యాగుల్లో నగలు, డబ్బు తీసుకెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.డోర్లకు సెంట్రల్ లాకింగ్, హై సెక్యూరిటీ లాక్స్ వాడాలని, సీసీ కెమెరాలను ఆన్లైన్లో పర్యవేక్షించాలని, డీవీఆర్ ని రహస్య ప్రదేశంలో ఉంచాలని, హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా మొబైల్ నుంచే ఇంటిని లైవ్గా చూడవచ్చని, సొంత ఇళ్లకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వంద్వ భద్రత ఇస్తుందని చెప్పారు. పాత తాళాలు, బలహీన గ్రిల్స్ ఉన్న ఇళ్లు దొంగల లక్ష్యం అవుతాయని కాబట్టి అందరూ అప్రమత్తం కావాలని వివరించారు.కాలనీల్లో గస్తీకి ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సోషల్ మీడియాలో మీ ప్రయాణ సమాచారాన్ని ముందుగా షేర్ చేయరాదని ఎస్పీ సూచించారు. కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసి వాచ్మెన్, సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని కోరారు.అత్యవసర సమాచారం కోసం డయల్ 100 లేదా వనపర్తి పోలీస్ వాట్సాప్ నెంబర్ 6303923200 ను సంప్రదించాలని ఎస్పీ సునీతా రెడ్డి ప్రజలను కోరారు

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి
### శ్రీవాణి అధినేతలు సుష్మ శశాంక - శ్రీవాణి కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం):**
సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి పండగ అని శ్రీవాణి అధినేతలు సుష్మ శశాంకలు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో సం క్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. విద్యార్థులు వివిధ రంగులతో ఆకర్ష ణీయమైన ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ రేకు లపల్లి సుష్మ చేతుల మీదుగా భోగి మంటలను ప్రారంభించారు.ఈ సందర్భంగా భోగిమంటల చు ట్టూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం రేకులపల్లి సుష్మ మాట్లా డు తూ, ఈ పండుగ సందర్భంగా మనం రైతులను గౌరవించుకోవాలని అన్నారు.అదేవిధంగా విద్యా ర్థులకు ప్రతి సంవత్స రం మా కళాశాలలో విద్యా ర్థులకు సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని తెలుపుతూ తల్లిదండ్రులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి భోగి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ ,బాల సాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 10 (నినాదం):**
క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు, ఉన్నత విద్యతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని, జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆట ఆడి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్, కార్యకర్తలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తుంది

– వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
–మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్



**మహబూబాబాద్ జనవరి 10(నినాదం):**
శనివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్యం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం (వీబీజీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది.మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్మించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు, శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, అలీం, విజయ లక్ష్మి , చంద్ర కళ, నజీర్, జియా, ఖాజా, జావీద్, జమీల్, డోలి సాయికిరణ్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికాస్ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌లో సంక్రాంతి శోభ

## ముగ్గుల పోటీలతో విద్యార్థుల్లో సంస్కృతి చైతన్యం





**మహేశ్వరం, జనవరి 10 (నినాదం):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్. రెడ్డి నగర్‌లోని వికాస్ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణం సంక్రాంతి పండుగ సందర్భంగా పండుగ కళతో కళకళలాడింది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఘనంగా సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహించింది. పాఠశాల ఆవరణలో చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో సందడి చేశారు. బాలికలు రంగురంగుల పట్టు చీరలు, లంగా–ఓణీలలో మెరిసిపోతే, బాలురు పంచె, కుర్తాలతో పండుగ శోభను మరింత పెంచారు. విద్యార్థులు వేసిన ముగ్గులు పండుగ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. గణపతి, పూల నమూనాలు, సంప్రదాయ చిహ్నాలతో రూపొందించిన ముగ్గులు సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించింది. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహం రెట్టింపైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ.జయంత్ రావు మాట్లాడుతూ, "విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని కూడా నేర్పాలి. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయి" అని తెలిపారు. డైరెక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ, పండుగలను పాఠశాల స్థాయిలో జరుపుకోవడం ద్వారా పిల్లలు మన సంస్కృతిని దగ్గరగా తెలుసుకుంటారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సంబరాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ముగ్గులు, సంప్రదాయ అలంకరణలు, విద్యార్థుల చిరునవ్వులతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల సీఎం సహాయనిధి మంజూరు చేయించారు. శనివారం రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రెండు లక్షల విలువ గల ఎల్ఓసి పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొలను హనుమంత రెడ్డి ఆదిరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రశాంత్ రెడ్డి, కొలన్ విక్రమ్ రెడ్డి, నవీన్ కుమార్, రాజ్ సుర పాల్గొన్నారు.

## లిటిల్ బర్డ్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



**నూతనకల్,జనవరి 10 (నినాదం):** మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్ పాఠశాల లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోరుగంటి శృతి మాట్లాడుతూ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని అన్నారు చిన్నారి విద్యార్థిని విద్యార్థులచే సాంప్రదాయంగా వేషాధరణ తో సంక్రాంతి పండగ పట్ల పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు చిన్నారులు చేసిన వేషాధారణ నృత్యాలు పలువురిని అలరింపజేశాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని ,పూజిత ,జ్యోతి పావని, శ్రీలత, లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు కపుల్స్ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ





**పాలేరు, జనవరి 10( నినాదం):** వాసవి క్లబ్ భక్త రామదాసు భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి కల్పన వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా సంక్రాంతి జరిగినది. ఈ కార్యక్రమం కొరట్ల గూడెం ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి సంతూరు వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రొప్రైటర్ మాటూరి సుబ్రహ్మణ్యం సంతూర్ ప్రొడక్ట్స్ వారు గెలిచిన వారికి బహుమతి అందజేయడం జరిగినది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో 65 మంది మహిళలు నేలకొండపల్లి ఒక వసుంధర కాలేజ్ నుంచి 15 మంది మొత్తం 80 మంది మహిళలు పాల్గొన్నారు. ఫస్ట్ ప్రైజ్ ఆర్ సుస్మితా రాణి బ్రీఫ్ కేస్ ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ కార్పొరేటివ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు న్యాయ నిర్ణీత ఇంటర్నేషనల్ డైరెక్టర్ అడ్వకేట్ కొత్త వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది. సెకండ్ ప్రైస్ పి భవాని,త్రీ పీస్ కిషన్ సెట్టు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి ఏఎస్ఐ మల్లయ్య చేతుల మీదగా ఇవ్వటం జరిగింది. థర్డ్ ప్రైజ్ టి రోజా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి కొరట్ల గూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి చేతుల మీదగా ఇవ్వటం జరిగింది. కన్సోలేషన్ బహుమతులు 10 రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు పాస్ట్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామసేసయ్య,దోసపాటి చంద్రశేఖర్,కొత్త కరుణ, తెల్లాకుల అశోక్,జయశ్రీ, కొత్త నవ్య,షరాబు పవన్, అత్తులూరి నాగలక్ష్మి, కురువెల్ల స్వాతి,దేవరశెట్టి స్రవంతి,దోసపాటి కళ్యాణి, చేతుల మీదగా అందజేశారు 67 మంది పార్టిసిపేషన్కు సంతూర్ ప్రొడక్ట్స్ సంతూర్ కంపెనీ ఆఫీసర్స్ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదాల అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు కొత్తపల్లి సుబ్బయ్య వార్డ్ మెంబర్స్ వసుంధర కాలేజ్ టీచర్స్ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధ సూర్యప్రకాష్ ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేశారు.

## పుట్టిన ప్రతి ఆడపిల్లకి మన నేస్తం బేబీ కిట్టు

### మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్



**మల్లాపూర్, జనవరి 10 (నినాదం) :** మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్ల కి మన నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2200 విలువ గల బర్త్ కిట్ ను మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ అందించారు. ఈ సందర్భంగా మన నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు రాజేష్ మాట్లాడుతూ కేసీఆర్ స్ఫూర్తితోనే బర్త్ కిట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్చ చిన్నారాజం, ఎర్ర రాజాం, ఉడుగుల గంగాధర్,జంగ గోపి, బడే బాలు, పోతార్ల ప్రవీణ్, ఉడుగుల శేఖర్, ఆశా కార్యకర్తలు లత, పద్మా, రాజేశ్వరి, సంస్థ సభ్యులు రాహుల్, నిఖిల్, సతీష్, రంజిత్, శివ, రమేష్, గ్రామప్రజాలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు.. ప్రతి రైతుకు చేరాలి



**మహేశ్వరం జనవరి 10 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతు పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు చేయబడుతున్న పథకాలకు లబ్ధి పొందడానికి కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు రిజిస్ట్రేషన్) నమోదు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి (డిస్ట్రిక్ అగ్రికల్చర్ ఆఫీసర్) డి. ఉషారాణి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల వ్యాప్తంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న రైతు రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి డి. ఉషారాణి ఆధ్వర్యంలో కందుకూరు మండలం పరిధిలోని కందుకూర్, మీర్ ఖాన్ పెట్, నిదునూరు నేదునూరు మరియు పులిమామిడి గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏ ఈ ఓ) చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో వివిధ పథకాల గురించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుండి రైతులకు అమలు చేయబడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క రైతు కచ్చితంగా ఫార్మార్ రిజిస్ట్రీ నమోదును కచ్చితంగా చేయించుకోవాలని, భవిష్యత్తులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే అన్ని పథకాలకు ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క రైతు పట్టాదారు పాసు బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని మీ గ్రామంలోని రైతు వేదిక లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి రైతు రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎల్. రాజు, డి. రాఘవేంద్ర చారి ,ఎండి. సమీయుద్దీన్, జె. శ్రీ హరి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు

### తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్



**ధర్మారం జనవరి 9 (నినాదం) :** మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 297, 298 లో యాంశాని మహేష్ తో పాటు వారి కుటుంబ సభ్యులు రైస్ మిల్ ఉండగా దాని అనుకొని సర్వే నెంబర్ 297లో ప్రభుత్వ భూమిలోకి వచ్చి అక్రమంగా నిర్మాణాలు చే పట్టిన క్రమంలో వెంటనే స్పందించి తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు రెవెన్యూ సిబ్బంది మరియు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి అట్టి ఆక్రమ నిర్మాణాన్ని జెసిపి సహాయంతో కూల్చివేశారు. సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు గానీ సాగు, కానీ చేసినట్లయితే ఉక్కు పాదం మోపుతామని, అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఎస్సార్ ఎస్పీ డిఈ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ రావు, పంచాయతీ కార్యదర్శి కుడిక్యాల రవి సిబ్బంది పాల్గొన్నారు.

## చామన పల్లిలో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట



**ధర్మారం జనవరి 9 (నినాదం) :** ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి ఆదేశాల అనుసారం ఈరోజు మండలంలోని చామనపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులు, గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అన్ని వార్డుల్లో తిరిగి అవసరమైన చోట నూతన స్తంభాలు మరియు లూసు కనెక్షన్ ఉన్నచోట స్తంభాలు సమాచారం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అధికారులు సిద్ధంగా ఉన్నారని మహిపాల్ రెడ్డి కిలవనపర్తి సెక్షన్ స్టాప్ తో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి నాగరాజు సర్పంచ్ తీగుళ్ల కవిత సతీష్ రెడ్డి వార్డు సభ్యులు బుస రాజుల శ్రీను మందపల్లి సాయిరాం రాపల్లి శ్రీకాంత్, హారిక, అంజి, నిట్టు లక్ష్మి రాయలింగు దాసరి సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లవి కిడ్జ్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు





**చేవెళ్ళ, జనవరి 10(నినాదం):** చేవెళ్లలోని పల్లవి కిడ్జ్ స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను చిన్నారులతో అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్నపిల్లలు రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నారులు వివిధ జానపద గీతాలకు నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వేషధారణలతో వేదికపైకి వచ్చి భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని చక్కగా ప్రతిబింబించారు. పిల్లల చిరునవ్వులు, ఉత్సాహభరిత నృత్యాలు, సంప్రదాయ అలంకరణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు మన పండుగల ప్రాధాన్యతను, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది సైతం పాల్గొని చిన్నారులను ప్రోత్సహించడంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగింది.

# భారత దేశ ఆత్మ గౌరవానికి ప్రతీక సోమనాథ్ దేవాలయం





● జవహర్‌నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్

**జవహర్ నగర్, జనవరి 10 (నినాదం):** భారత దేశ ఆత్మగౌరవానికి సౌభ్రాతృత్వానికి లౌకికతకు, సోమనాథ్ దేవాలయం ప్రతీక అని జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ అన్నారు. మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచన మేరకు జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ స్థానిక శివాలయంలో అభిషేకంతో పాటు శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సోమనాథ్ దేవాలయాన్ని పునరుద్ధ రించారని 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ప్రాణ ప్రతిష్ట జరిగిందని ఆ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయాలలో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఇవి సర్వ మానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక దేశమని దేశంలో ప్రజలంతా సోదర భావంతో ఐక్యమత్వంతో మెలుగుతున్నారని భారతదేశం ఒక వెలుగు వెలుగుతున్న గొప్ప శక్తి అని, భారతీయులు ప్రపంచంలోనే, గుణంలో, సేవాభావంలో శక్తివంతులని తెలిపారు". భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలిపినట్లు "సోమనాథ్ ఒక దేవాలయం మాత్రమే కాదని అది భారతదేశం యొక్క ఆత్మ గౌరవ ప్రతీక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, మహేందర్ యాదవ్, కుర్ర పుణ్యరాజు మరాటి బాబు, లిఖిత యాదవ్, మాధవి ,చంద్రమౌళి, రామ్ నాయక్, వేపుల సన్నీ, రాజు, శ్రవణ్ కుమార్, రాఘవేంద్ర చారి, లక్ష్మరెడ్డి, భవాని, ఝాన్సీ, సంజీవ్ గౌడ్, శివ ప్రసాద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు..!



**పాలేరు, జనవరి 10( నినాదం):** తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల ను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభకు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీ ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షమ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్,మందడి వెంకటేశ్వర్లు,తీగ రాములు,మేకల వెంకటేశ్వర్లు,కాకామాను' మల్లిఖార్జునరావు,అంబటి వెంకటేశ్వర్లు,బోయిన రామనాథం,గుగులోత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


# అధైర్యపడవద్దు.. పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భరోసా

**నల్లబెల్లి, జనవరి 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో గెలుపు--ఓటములు సహజమని, ఓటమితోనే రాజకీయ ప్రయాణం ముగిసిపోదని స్పష్టం చేశారు. శనివారం , మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన గౌనె శ్రీదేవి, మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన యార రేణుక మధుకర్ స్వగృహాలకు వెళ్లిన పెద్ది సుదర్శన్ రెడ్డి వారిని వ్యక్తిగతంగా కలుసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనేవి నిరంతర ప్రక్రియ అని, ఒకసారి ఓడిపోయినంత మాత్రాన రాజకీయంగా అవకాశాలు కోల్పోయినట్లు కాదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ఎప్పుడూ వదిలిపెట్టమని, ఓటమి చెందిన ప్రతి అభ్యర్థికి తానూ, పార్టీ కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో కష్టకాలంలోనూ పార్టీతో కలిసి నిలబడిన వారికే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నాయకత్వాన్ని మరింత బలపరుస్తామని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ బాధ్యుడు మామిండ్ల మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీసర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శబరిమల పయనమైన అయ్యప్ప భక్తులు



**వెల్గటూర్, జనవరి10(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప భక్తులు శనివారం మాల విరమణ కోసం శబరిమలకు తరలి వెళ్లారు.సుమారు గత 45 రోజులుగా అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు శనివారం స్థానిక హనుమాన్ ఆలయంలో శ్రీ పెండ్యాల బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని దీక్ష విరమణకు శబరిమల బయలుదేరారు.శబరిమల బయలుదేరిన భక్తులకు కుటుంబసభ్యులు,సన్నిహితులు శబరి దర్శనం పూర్తి చేసుకుని విజయవంతంగా శబరిమల యాత్ర పూర్తి చేయాలని ఆకాంక్షంచారు.వెల్గటూర్ నుండి సుమారు ఇరవై మంది అయ్యప్ప దీక్ష పరులు శబరిమల యాత్రకు బయలుదేరారు.

## ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**నూతనకల్, జనవరి 10 (నినాదం):** మండల కేంద్రంలో నాగర్జున ప్రైవేటు పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.రంగురంగుల ముగ్గులు,హరిదాసు వేషాధారణతో విద్యార్థులు అలరించారు.భోగి మంటలు వేసి పతంగులు ఎగరవేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ..నాటి సంస్కృతి,సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటి తరానికి తెలియజేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సంక్రాంతి సమయంలో రైతులు పంట ఉత్పత్తులను విక్రయించి సంతోషంగా ఉంటారని అందుకే ఈ పండుగను ప్రతి ఇంటింటా ఘనంగా జరుపుకుంటారని ఉపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల సేవలు

# వినియోగించుకోవాలి

### మూడుచెక్కలపల్లి సర్పంచ్ కవిత దేవునాయక్



**నల్లబెల్లి, జనవరి 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామంలోని అంగన్వాడీ రెండో కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం అంగన్వాడీల ద్వారా పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్యా సంబంధిత సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే సరైన ఆహారం, సమయానికి టీకాలు, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే విద్య ఎంతో కీలకమని ఆమె తెలిపారు. అంగన్వాడీ టీచర్లు విజయ, సరితలు మాట్లాడుతూ, కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై అవగాహన పెంచేందుకు గ్రామస్థుల సహకారం అవసరమని చెప్పారు. ఆశా వర్కర్లు గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, గ్రామ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ సతీమణిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం,నర్సంపేట డివిజన్ నమస్తే తెలంగాణ ఆర్సీఐ ఇన్‌చార్జ్ భాస్కర్ సతీమణి ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి పొందుతున్న నేపథ్యంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ నివాసానికి వెళ్లిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షంచారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ, అవసరమైన సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో పరస్పర సహకారం, మానవీయ విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, డా. బానోతు సారంగపాణి నల్లబెల్లిమాజీ సర్పంచ్ నాన పోయిన రాజారామ్ మండల నాయకులు, వైనాల వీరస్వామి గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని భాస్కర్ కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# యువత చూపు బీజేపీ వైపు ఉన్నది..

• జ్వాలా నర్సింహారావు



**పాలేరు, జనవరి 10(నినాదం):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన నేలకొండపల్లి మండల పార్టీ సమావేశం భైరవునిపల్లి గ్రామం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు,నివాసంలో మండల నాయకుల,బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మండల ప్రభారీ జ్వాలా నర్సింహారావు,పాలేరు ఇంచార్జ్ నున్నా రవి కుమార్ పాల్గొన్నారు ఈ సందర్బంగా జ్వాలా నర్సింహారావు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం పై ద్రుష్టి పెట్టాలని పిలుపునిచ్చారు, పార్టీ నిర్మాణ పటిష్టానికి ప్రతి కార్యకర్త క్షత్ర స్థాయిలో కృషి చేసేట్టటు నాయకులు భాద్యత తీసుకోవాలని అన్నారు,కేంద్ర ప్రభుత్వం పథకాలు,మోడీ పాలన పై ప్రజల్లో అవగాహనా పెంచాలని పిలుపునిచ్చారు, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేసిన్నపుడే నాయకుడిగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు,ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలునిచ్చారు,రానున్న రోజుల్లో తెలంగాణా లో డబుల్ ఇంజన్ సర్కార్ రానుందని అన్నారు, మండలలో రానున్న రోజుల్లో మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని దాంట్లో ఎటువంటి సందేహం లేదని అన్నారు, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతున్నారని యువత బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమం లో బీజేపీ పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్,మండల ప్రధానకార్యదర్శి మల్లె బోయిన గోవిందరావు, సీనియర్ నాయకులు భువనసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం,కోటి హనుమంతరావు,మండల నాయకులు,గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్,కాళంగి వెంకటేశ్వర్లు, లింగనబోయిన వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, కొండా హర్షవర్ధన్,గెల్లా నాగసాయి,జెల్లా సురేష్, కొదమగండ్ల స్వామి దాస్,రామారావు,బానోత్ శ్రీనివాసరావు,కట్టా అప్పారావు,జోగుపర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలానికి చెందిన పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి దశదిన కర్మ కార్యక్రమాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలం కేంద్రంలో నారక్కపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు సిరిబొమ్మల వీరన్న, సిరిబొమ్మల వీరస్వామి తల్లి సిరిబొమ్మల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, తొమ్మిదవ రోజు కర్మ కార్యక్రమానికి హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షంచారు, దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అహ్మద్ పాష తండ్రి ఎం.డి. మైనొద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, ఇలాంటి కష్టకాలంలో పార్టీ శ్రేణులు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి, నల్లబెల్లి మండల మాజీ ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తిప్పారపు రాంబాబు, భాషబోయిన రాజు, సర్పంచులు ఉట్కూరి అశోక్, దండం సంపత్, పులి రమేష్, ఉపసర్పంచ్ సూరబోయిన రాంబాబు, మాజీ ఎంపీటీసీలు ఓదెల రవి, గుండాల రాజకొమురయ్య, వడ్లూరి లక్ష్మయ్య, కన్నూరి రమేష్, దొంగరి నారాయణ, మొట్టె రాజు, అడప సాంబమూర్తి, పెరమండ్ల సురేష్, మిడిదొడ్డి సురేష్, గుంపుల రాజు, వక్కల సంతోష్, మిడిదొడ్డి కుమారస్వామి, మెరుగు రాజేందర్‌తో పాటు ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో..

# పేరు నమోదు చేసుకోవాలి



**నూతనకల్,జనవరి 10 (నినాదం):** డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని ఇన్చార్జి వ్యవసాయ అధికారి జానయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ,రైతు సంక్షమశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రైతుల డిజిటల్ డేటా బేస్,ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల ఆధార్ నెంబరు, భూమి,ఇతర వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. రిజిస్ట్రేషన్ అయిన అన్నదాతలకు మాత్రమే కేంద్ర పథకాలైన పీఎం కిసాన్,పంట బీమా తదితర పథకాలు వర్తించే అవకాశం ఉన్నాయని ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంగ రమేష్



**వెల్గటూర్,జనవరి10(నినాదం):** ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రాజారాం పల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ను శనివారం మండల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం రాజారాం పల్లి గ్రామంలోని జెపిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎండపల్లి మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల సమావేశంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా సంగ రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సర్పంచులు తాటిపర్తి రాజమ్మ శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,కొంగల జగదీశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మారం సునీత జెలేందర్ రెడ్డి,కాంధికట్ల అమృత రాజేష్, కోడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్, బాలసాని శారద మల్లేశం గౌడ్, సింగిరెడ్డి లింగారెడ్డి, దర్శనల నరేష్, పడిదం లావణ్య మొగిలి, ఆవుల మమత తిరుపతి, గంధం భాస్కర్, బిడ్డల ప్రవీణ్ లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంగ రమేష్ యాదవ్ ను మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంగ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎండపెల్లి మండలంలో ఉన్న 15 గ్రామాల సర్పంచుల గ్రామాల్లో ఉన్న సమస్యల కోసం,అభివృద్ధి కోసం పాటు పడుతానని హామీ ఇచ్చారు.దీనికి సహకరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ ఎంపీపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావుకు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,మద్దెల గోపాల్ రెడ్డికి.తన ఎన్నికకు సహకరించిన సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నల్లబెల్లి గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రాజీనామా

### పరికి కోర్నెల్ ప్రకటన



**నల్లబెల్లి, జనవరి 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి పరికి కోర్నెల్ శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వినూత్న పోరాటాలకు నిలయంగా నిలిచిన,మండల కేంద్రానికి గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా గ్రామస్తుల సహాయ సహకారాలతో సుమారు రెండున్నర సంవత్సరాల పాటు సేవలందించినట్లు తెలిపారు. అయితే స్థానిక ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా తాను ఆ పదవికి న్యాయం చేయలేకపోతున్నానన్న భావనతో పాటు పాలకవర్గం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.తన రాజీనామాకు ఎలాంటి ఒత్తిళ్లు లేవని, పూర్తిగా తన స్వచ్ఛంద నిర్ణయంతోనే పదవికి రాజీనామా చేస్తున్నట్లు పరికి కోర్నెల్ స్పష్టం చేశారు. ఈ కాలంలో తనకు సహకరించిన నల్లబెల్లి గ్రామ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పరికి కోర్నెల్ ప్రస్తుతం అన్నగార్నవర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యానికి అంగన్వాడీ కీలకం



**నల్లబెల్లి, జనవరి10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వంచే అందిస్తున్న అంగన్వాడీ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అన్నారు. శనివారం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. గర్భిణీల ఆరోగ్యం మెరుగుపడితేనే ఆరోగ్యవంతమైన తరాలు రూపొందుతాయని ఆమె పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు వంటి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి రామ్మూర్తి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్లు, గ్రామ సిబ్బంది మార్త నరేందర్, బల్ల రాజు, రాపర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం । తెలంగాణ
11 జనవరి 2026


# ఇంటి పేరును విక్టరీగా మార్చుకున్న వీరమాచనేని

### జనవరి 11... విక్టరీ మధుసూదన్ రావు వర్ధంతి

వి.మధుసుదనరావు (వీరమాచనేని మధుసూదనరావు) తెలుగు సినిమా ప్రముఖ దర్శకులు. తెలుగు సినీ రంగంలో అర్ధ శతాబ్దం పాటు ఎన్నో చిత్రాలకు దర్శకునిగా పని చేసి, విజయవంతం కావడానికి కృషి సల్పి, విజయం సాధించి, "విక్టరీ" మధుసూదన్ రావు గా పేరు గాంచారు. ప్రజానాట్య మండలి నేపథ్యం నుంచి సినిమా రంగానికి వచ్చిన ఉత్తమ కళా పిపాసి ఆయన.



తెలుగు చిత్ర సీమలో మకుటం లేని మహారాజులుగా చెలామణి అయిన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లతో ఎన్నో విజయ వంతమైన చిత్రాలు తీశారు. తరవాతి కాలంలో శోభన్ బాబు, కృష్ణం రాజు, కృష్ణ వంటి హీరోలతో ఎన్నో చిత్రాలను అందించి, సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా గుర్తింపు పొందారు.1962 లో సూపర్ స్టార్ కృష్ణని పరిచయం చేస్తూ "పదండి ముందుకు" తీశారు.హీరోలు నాగార్జునను "విక్రం" ద్వారా, జగపతి బాబును "సింహ స్వప్నం" ద్వారా,రమేష్ బాబుని "సమ్రాటు చిత్రం ద్వారా తెలుగు వెండి తెరకు పరిచయం చేశారు.ప్రముఖ దర్శకులైన కె.రాఘవేంద్ర రావు, కోదండ రామిరెడ్డి, పి.సి.రెడ్డి, శేఖర్, బోయిన సుబ్బారవు, వంశీ, శివ నాగేశ్వరరావు, మున్నగు వారు ఈయన దగ్గర శిష్యరికం చేసినవారే.

విక్టరీ" నే యింటి పేరు చేసుకొన్న వి.మధుసూదన రావు గారు 1923 జులై 27 జన్మించి లో కృష్ణా జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. ఆ తరువాత మద్రాసు వెళ్లి ఐ.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు వంటి వారి పరిచయంతో సినీ రంగ ప్రవేశం చేశారు.

అయన కె.ఎస్.ప్రకాశరావు వద్ద చలనచిత్రీకరణ పాఠాలు నేర్చుకొని, 1958 లో చదలవాడ కుటుంబరావు నిర్మించిన "సతీ తులసి" పౌరాణిక చిత్రానికి మొదటిసారిగా దర్శకత్వం వహించి, దర్శకుడయ్యారు. కమ్యూనిస్ట్ భావజాలం ఒంట పట్టించుకున్న ఆయనకు తొలి సినిమాగా 'సతీ తులసి' పౌరాణిక సినిమా దర్శకత్వ అవకాశం రావడం యాదృచ్ఛికమే అయినా, చిత్తశుద్ధితో, వృత్తి నిబద్ధతతో కృషి చేసి, విజయం సాధించడం విశేషం. ఆయన తీసిన ప్రతీ భక్తి రస ప్రధాన పౌరాణిక చిత్రాలు ఘనవిజయం సాధించడం ఆయన అంకితభావానికి నిదర్శనం.

ఆ తరువాత వి.బి.రాజేంద్ర గారి "జగపతి" వారి "అన్నపూర్ణ" సినిమాకు దర్శకత్వం వహించగా అది 100 రోజులు నడిచి విజయవంత మయింది. ఒక దశలో జగపతి సంస్థకు మధుసూదనరావు గారే రెగ్యులర్ దర్శకుడు.

మద్రాసు నుండి హైదరాబాద్ వచ్చి మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ స్థాపించి ఎంతో మందిని నటులుగా తీర్చి దిద్దారు. 1964 లో తనతో పాటు ప్రజా నాట్య మండలిలో పనిచేసిన సరోజినిని ఆదర్శాలకు కట్టుబడి వివాహం చేసుకున్నారు. ఆమె తరువాత పూర్తిగా మహిళలతో సినిమా తీసి గిన్నిస్ రికార్డుకి ఎక్కారు. తెలుగు చలన చిత్ర సీమలో 50 సంవత్సరాలుగా కొనసాగుతూ నాలుగు భాషలలో కలిపి 71 చిత్రాలకు దర్శకత్వం వహించి "వీరమాచనేని"కి బదులు "విక్టరీ" నే ఇంటి పేరుగా చేసుకున్నారు. రక్తసంబంధం, ఆరాధన, ఆత్మబలం, గుడిగంటలు, మంచి కుటుంబం, లక్ష్మీ నివాసం, కళ్యాణ మంటపం, మంచి రోజులు వచ్చాయి, కృష్ణవేణి, జేబుదొంగ, చక్రధారి, ఎదురీత, విచిత్ర జీవితం, అంగడిబొమ్మ, మల్లెపూవు, శివమెత్తిన సత్యం, సంసారం, సంతానం, విక్రమ్, సామ్రాట్ , ప్రాణ స్నేహితులు, ఆత్మకథ, సింహస్వప్నం, పాపే మా ప్రాణం లాంటి 23 సినిమాలు రీమేక్ చేయగా, అన్ని విజయ వంతం కావడం గమనార్హం. నవలలని సినిమాలుగా మలిచి ప్రజాదరణ పొందడంలో అందెవేసిన చేయిగా ఖ్యాతిని ఆర్జించారు.

సతీ తులసి (1959), వీరాభిమన్యు (1965), ట్యాక్సీ రాముడు (1961), ఆరాధన (1962), పదండి ముందుకు (1962), రక్త సంబంధం (1962), లక్షాధికారి (1963), ఆత్మ బలం (1964), అంతస్తులు (1965), గుడి గంటలు (1965), మంచి కుటుంబం (1965), ఆస్తి పాస్తులు (1966), డ్రైవర్ ఆనంద్ (1966), జమీందార్ (1966), లక్ష్మీ నివాసం (1968), అదృష్ట వంతులు (1968), ఆత్మీయులు (1969),
మనుషులు మారాలి (1969), లవ్ కుశ్ (హింది), దేవి (1970), సమాజ్ కొ బదల్ డాలో (1970)), కళ్యాణ మండపం (1971), మంచి రోజు లొస్తాయి (1972), కన్న కొడుకు (1973), భక్త తుకారాం (1973), కృష్ణవేణి (1974), ప్రేమలు పెళ్ళిళ్ళు (1974), జేబు దొంగ (1975), చక్రధారి (1977),
ఎదురీత (1977), ఈ తరం మనిషి (1977), అంగడి బొమ్మ (1978),
మల్లెపూవు (1978), జూదగాడు (1979), శివమెత్తిన సత్యం (1979), ఛండీ ప్రియ (1980),
జీవిత రథం (1981), పులి బిడ్డ (1981), బంగారు కానుక (1982), విక్రమ్ (1986), సామ్రాట్ (1987), కృష్ణగారి అబ్బాయి (1989) తదితర చిత్రాలకు దర్శకత్వం వహించారు.

ఆయన తన 95వ ఏట, 2012 జనవరి 11న అనారోగ్యంతో మరణించారు.

# శాంతి భద్రతలపై సర్పంచ్‌లతో పోలీసుల సమావేశం

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం):** ఇల్లందకుంట మండలంలో శాంతి భద్రతలు ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు కొత్తగా ఎన్నికైన సర్పంచులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ సమావేశం నిర్వహించారు. ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కుమార్ ఇల్లందకుంట తహసిల్దార్ డి. రాజమల్లు కలిసి నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో గ్రామాల్లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలైన రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన, మాదక ద్రవ్యాల నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్టపరమైన పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సర్పంచులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.



# ప్రజల జీవితాలలో మమేకమైన ఆర్టీసీ

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటు దినం

1958 జనవరి 11, తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఒక కీలక తేదీ. ఆ రోజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఆర్టీసీ) అధికారికంగా ఏర్పాటైంది. కోస్తా, రాయలసీమ ప్రాంతాలలోని ప్రైవేటు రవాణాను జాతీయం చేయడంతో ఈ సంస్థ అస్తవ్యస్తంగా ఉన్న రవాణా వ్యవస్థకు ఒక క్రమబద్ధమైన నిర్మాణాన్ని అందించింది.

ఏర్పాటుకు నేపథ్యం...
**విభజన మరియు ఏకీకరణ:** భారతదేశ స్వాతంత్ర్యానంతరం విభజన సమయంలో ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో భాగమైంది. తెలుగు భాషా ప్రజల ఆకాంక్ష మేరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. తర్వాత తెలంగాణతో కలిసి గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో రవాణా వ్యవస్థ మరింత విస్తరించింది.
**ప్రైవేటు రవాణా సమస్యలు:** ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందు ప్రైవేటు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. టికెట్ రేట్లు ఏకరీతిగా లేకపోవడం, బస్సుల నాణ్యత తక్కువగా ఉండడం వంటి సమస్యలు ఎదురైనాయి. ప్రజా రవాణా అవసరం: పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ నేపథ్యంలో ప్రజలకు సరైన రవాణా సౌకర్యాలు అందించడం అత్యవసరం అని గుర్తించబడింది.

**ఏపీఆర్టీసీ ఏర్పాటుతో కలిగిన ప్రయోజనాలు...**
**ఏకీకృత రవాణా వ్యవస్థ:** ప్రైవేటు రవాణాను జాతీయం చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏకీకృత రవాణా వ్యవస్థ ఏర్పడింది.
సరసమైన టికెట్ రేట్లు: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా టికెట్ రేట్లను నిర్ణయించారు.
**బస్సుల నాణ్యత పెరుగుదల:** క్రమంగా బస్సుల నాణ్యత పెరిగి ప్రయాణికులలకు మెరుగైన సౌకర్యాలు లభించాయి.
**గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం:** గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని విస్తరించడానికి ఏపీఆర్టీసీ కృషి చేసింది.
**ఉద్యోగ అవకాశాలు:** ఏపీఆర్టీసీ ఏర్పాటుతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి.

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ...**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC) రాష్ట్ర ప్రజలకు రవాణా సేవలను అందిస్తూ సామాజిక, ఆర్థిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) నుంచి టీఎస్ఆర్టీసీగా విడిగా ఏర్పడింది. టీఎస్ఆర్టీసీ ప్రజలకు సమర్థవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు అంకితభావంతో పనిచేస్తోంది.

టీ ఎస్ ఆర్టీసీ ఆవిర్భావం...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల రవాణా అవసరాలు పెరిగాయి. ఈ క్రమంలో ఏపీఎస్ఆర్టీసీని విభజించి 2016లో టీఎస్ఆర్టీసీని ప్రత్యేక సంస్థగా ఏర్పాటు చేశారు. టీఎస్ఆర్టీసీ తెలంగాణ ప్రజల రవాణా అవసరాలకు ప్రత్యేకించి సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

మొదటి దశలో TSRTC సేవలు:



**బస్సుల సంఖ్య:** TSRTC ప్రారంభంలో 10,000 బస్సులు, 95 డిపోలు, 364 బస్సు స్టేషన్‌లతో కార్యకలాపాలు ప్రారంభించింది.
**ఉద్యోగులు:** సుమారు 57,000 మంది ఉద్యోగులు టీఎస్ఆర్టీసీలో చేరారు.
కనెక్టివిటీ: తెలంగాణలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలను అనుసంధానిం చేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది.

TSRTC సేవల విభాగాలు...
పల్లె వెలుగు బస్సులు:
గ్రామీణ ప్రాంతాలకు కనీస చార్జీలతో రవాణా అందిస్తోంది.
70% మంది గ్రామీణ ప్రజలు టీఎస్ఆర్టీసీ పల్లె వెలుగు సేవలను వినియోగిస్తున్నారు.

**సిటీ బస్సు సేవలు...**
హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి నగరాల్లో సిటీ బస్సులు నడుపుతోంది.నగరాల ట్రాఫిక్‌ను తగ్గించడంలో వీటి పాత్ర కీలకం.
సూపర్ లగ్జరీ బస్సులు:దూర ప్రయాణాల కోసం అధునాతన సౌకర్యాలతో బస్సులు అందిస్తోంది. శీతలీకరణతో పాటు లగ్జరీ సీటింగ్ కూడా అందుబాటులో ఉంది.

**గరుడ, గరుడ ప్లస్ బస్సులు:**
వోల్వో, స్కానియా వంటి అధునాతన వాహనాలు ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్నాయి.

**పర్యాటక సేవలు:**
యాదగిరిగుట్ట, బసర, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సేవలు. పర్యాటకులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**డిజిటల్ సేవలు:**
ఆన్‌లైన్ టికెట్ బుకింగ్, లైవ్ బస్సు ట్రాకింగ్ వంటి సదుపాయాలను అందిస్తోంది.ప్రయాణీకులకు వేడుకల సమయంలో ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతోంది.

టి ఎస్ ఆర్టీసీ ప్రాధాన్యత...
**గ్రామీణ ప్రాంతాలకు సేవలు:** దాదాపు ప్రతి గ్రామాన్ని పట్టణాలకు అనుసంధానం చేస్తోంది. ఇది గ్రామీణ అభివృద్ధికి దోహద పడుతోంది.
**పర్యావరణ పరిరక్షణ:**ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి పర్యావరణ సమస్యలను తగ్గించేందుకు కృషి. నిర్జీవ ఇంధన వనరుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను నియంత్రిస్తోంది.

**ఆర్థిక ప్రాధాన్యత:** ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర ఆదాయానికి మద్దతు. ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన భాగంగా ఉంది.

సురక్షిత ప్రయాణం: ప్రతి బస్సు డ్రైవర్ మరియు కండక్టర్‌కు ప్రత్యేక శిక్షణ. ప్రయాణికుల భద్రత టి ఎస్ ఆర్టీసీకి అత్యంత ప్రాధాన్యం.

**టి ఎస్ ఆర్టీసీకి సవాళ్లు..**
**ఆర్థిక సమస్యలు:** పెరిగిన ఇంధన ధరల వల్ల నిర్వహణ ఖర్చులు పెరిగాయి. ప్రైవేటు బస్సుల పోటీ కారణంగా ఆదాయంలో తగ్గుదల.
**ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ పోటీ:** ప్రైవేట్ క్యాబ్‌లు బస్సుల పోటీ పెద్ద సవాల్‌గా మారింది.
పాత బస్సుల నష్టం:పాత బస్సుల నిర్వహణ వ్యయం ఎక్కువవుతోంది. సేవల నాణ్యతను మెరుగుపరచడం అవసరం.

**భవిష్యత్తు వ్యూహాలు..**
**ఆధునికీకరణ:** కొత్త బస్సులను ప్రవేశపెట్టి సేవలను మెరుగుపర చడం. ఎలక్ట్రిక్ బస్సులు, గ్రీన్ టెక్నాలజీ వినియోగం.
డిజిటల్ సేవల విస్తరణ.లైవ్ ట్రాకింగ్, ఆన్‌లైన్ బుకింగ్‌ను మరింత విస్తరించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడం.
**ప్రభుత్వ మద్దతు:** ఆర్థిక సహాయం, సబ్సిడీలు ద్వారా పునరుద్ధరించడం.
**సేవల విస్తరణ:** కొత్త మార్గాలు, ప్రత్యేక పర్యాటక సేవలు ప్రారంభిం చడం.నగరాల ట్రాఫిక్‌ను తగ్గించేందుకు మెట్రోపోలిటన్ సేవలను బలోపేతం చేయడం.

టిఎస్ఆర్టీసీ...తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలలో భాగంగా ఉంది. ఇది కేవలం రవాణా సేవలు అందించడంలోనే కాకుండా, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కూడా సహకరిస్తోంది. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, రాబోయే రోజులలో మరింత శ్రేయోభిలాషిగా మారే అవకాశం ఉంది."సురక్షిత ప్రయాణం, సౌకర్యవంతమైన సేవ" అన్న నినాదంతో టి ఎస్ ఆర్టీసీ తెలంగాణ గర్వకారణంగా నిలుస్తోంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాల మిస్ట్...**
**9440595494**

# మానవ అక్రమ రవాణా - ఒక మానవతా విషాదం

### జనవరి 11...జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా మానవ అక్రమ రవాణా ఒక క్రూరమైన నేరంగా కొనసాగుతోంది. ఇది వ్యక్తుల జీవితాలను దోచుకుంటూ, వారి స్వేచ్ఛను హరించి, అనేక శారీరక, మానసిక బాధలను కలిగిస్తోంది. ప్రతి సంవత్సరం జనవరి 11న మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటూ, ఈ సమస్యపై అవగాహన కల్పించడం, బాధితుల హక్కులను రక్షించడంలో ప్రపంచం ముందడుగు వేస్తోంది.

**మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి?**

మానవ అక్రమ రవాణా అంటే... ఒక వ్యక్తిని మోసం చేయడం, బలవంతం చేయడం లేదా ప్రలోభ పెట్టడం ద్వారా తరలించడం. వారి శ్రమ, లైంగికత, లేదా ఇతర ప్రయోజనాల కోసం వారిని ఇబ్బందులకు గురి చేయడమే ముఖ్య ఉద్దేశం. ఇది అనేక రూపాల్లో ఉంటుంది:

గులామి వ్యాపారం - బలవంతపు కార్మికులుగా మార్చడం,
లైంగిక దోపిడీ - వ్యభిచారంలోకి బలవంతంగా నెట్టడం,
బాలల అక్రమ రవాణా - బాలలను కూలీగా, వైషమ్యాల కోసం వాడుకోవడం,
అవయవాల అక్రమ వ్యాపారం - బాధితుల అవయవాలను అన్యాయంగా తీసుకోవడం.



మానవ అక్రమ రవాణా ఎందుకు జరుగుతుంది?

మానవ అక్రమ రవాణా కొనసాగడానికి ప్రధాన కారణాలు...
పేదరికం: జీవనోపాధి కోసం పేదలు ప్రలోభాలకు గురవుతారు.
విద్య, అవగాహన లేమి: తక్కువ స్థాయిలో ఉన్న ప్రాంతాల ప్రజలు ఈ నేరానికి బలవుతారు.
అసమానతలు: లింగ, జాతి, మత వివక్షలు మానవ అక్రమ రవాణాను ప్రోత్సహిస్తాయి.
నేర మాఫియాలు: సంఘటిత నేర గుంపులు దీన్ని లాభదాయకమైన వ్యాపారంగా నిర్వహిస్తాయి.

బాధితులపై ప్రభావం...
శారీరక హింస: బాధితులపై రోజువారీ హింస.
లైంగిక హింస: బలవంతపు లైంగిక దోపిడీకి గురి కావడం.
మానసిక వేధింపులు: భయభ్రాంతులు, అవమానం, ఒత్తిడి.
బలవంతపు కార్మిక దోపిడీ: తక్కువ వేతనాలకే ఎక్కువ పని చేయించడం.
స్వేచ్ఛ కోల్పోవడం: తమ మనోగతానికి విరుద్ధంగా ఒక ప్రదేశంలో నిర్బంధించడం.

మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు...
చట్టాల అమలు:
ఈ నేరాలకు కఠిన శిక్షలు విధించే చట్టాలు రూపొందించాలి. అంతర్జాతీయ చట్టాల అమలు ద్వారా నేరస్థులను శిక్షించాలి.

అవగాహన:
ప్రజలలో మానవ అక్రమ రవాణా ప్రమాదాలపై అవగాహన కల్పించాలి.
పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఈ విషయం గురించి చెప్పాలి.
బాధితుల పునరావాసం:
బాధితులకు భౌతిక, మానసిక చికిత్స అందించాలి. వారిని నేరపరుల నుంచి రక్షించేందుకు ప్రత్యేక సాయం అందించాలి.
ఉద్యోగ అవకాశాలు మరియు విద్య అందించాలి.
పోలీస్ మరియు చట్ట అమలు సంస్థల సమన్వయం: నేరస్థుల గుట్టు రట్టు చేయడానికి మరియు బాధితులను రక్షించడానికి బలమైన చట్ట వ్యవస్థ అవసరం.
ఆర్థిక అవకాశాలు: పేదరికాన్ని తగ్గించడానికి, ప్రతి వ్యక్తికి సమాన ఆర్థిక అవకాశాలు కల్పించాలి.

మానవ అక్రమ రవాణా సమస్య సమాజానికి చెరగని మచ్చ. ఈ దినోత్సవం మానవతా విలువలను గుర్తుచేసే అవకాశం. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధితుల పక్షంలో నిలబడి, అవగాహన పెంచి, ఈ సమస్యను నిర్మూలించేందుకు కృషి చేయాలి. మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవత్వం, సహకారం, సమగ్ర దృష్టి అవసరం. మనం కలిసి పని చేస్తే, మానవ అక్రమ రవాణా రహిత ప్రపంచాన్ని నిర్మించ గలుగుతాం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాల మిస్ట్...**
**9440595494**

# పాత్రికేయ ఘనాపాఠి తుర్లపాటి

### జనవరి 11...తుర్లపాటి వర్ధంతి

పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు (1933 ఆగస్టు 10 - జనవరి 11, 2021) ప్రముఖ పాత్రికేయుడు, రచయిత, వక్త. ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం వద్ద కార్యదర్శిగా పనిచేశారు. పాత్రి కేయు డిగా, రచయితగా, వ్యాఖ్యా తగా, సభాధ్య క్షు డిగా, అనువాద ప్రాసంగికునిగా ప్రసిద్ధి కెక్కా రు.18మంది ముఖ్య మంత్రులతో సన్నిహి తంగా మెలిగిన వారు. ఆయన రాసిన '18 మంది ముఖ్యమంత్రు లతో నా ముచ్చట్లు' అనే పుస్తకంలో అనేక ఆసక్తికర విషయాలు గ్రంథస్థం చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికా ర్డు, అష్టాదశ సహస్రసభా కేసరి బిరుదు కూడా పొందారు. 2002లో కేంద్ర ప్రభు త్వం నుంచి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పుర స్కా రాన్ని అందుకున్న తొలి తెలుగు జర్నలి స్టుగా నిలిచారు. రాజకీయ, సినీ తదితర రం గాల ప్రముఖులతో సన్నిహిత పరిచయాలు కలిగి, అక్కినేని నాగేశ్వరరావు కు " నట సామ్రాట్ " బిరుదుని " ప్రతిపాదించినది తుర్లపాటే.
1933లో విజయవాడలో జన్మించారు. 19 46లో 14సంవత్సరాల వయసులోనే తుర్ల పాటి పాత్రికేయ వృత్తిలోకి అడుగు పెట్టారు. 1947లో రచనా ప్రస్థానంలో భాగంగా మాతృభూమి పత్రికలో 'స్వరాజ్యం లో స్వా తంత్ర్యం' అనే ఆయఅబశ్రీశ్రీనఅబశ్రీశ్రీ తొలి వ్యాసం 1947 మార్చి 22న ప్రచురితమైంది. 1951లో ఆచార్య ఎన్‌జీ రంగారావు వాహిని పత్రికలో మొదటిసారిగా కుటుంబరావు ఉప సంపాదకుడిగా పనిచేశారు. తర్వాత చల సాని రామారాయ్ 'ప్రతిభ' పత్రికకు ఎడి టర్‌గా విధులు నిర్వర్తించారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆయన్ని చెన్నైకి పిలి పిం చి, తను నడుపుతున్న ప్రజాపత్రికలో సహా య సంపాద కుడిగా నియమించారు. అంతే కాకుండా సహాయ సంపాదకుడితో పాటు ప్రకాశం పంతులుకు కార్య దర్శిగానూ ఏక కాలంలో పని చేశారు. అనంతర కాలంలో 1960 మే 21 నుండి 1963 జూన్ వరకు, 1965 నుండి 1991చివరి వరకు ఆంధ్ర జ్యోతికి ఎడిటర్‌గా పనిచేసి తదుపరి స్వేచ్ఛా పాత్రికేయునిగా తన వ్యాసంగం కొనసాగిం చారు. ప్రముఖ నాయకులు అంబేద్కర్, నెహ్రూ, రాజాజీలను ఇంటర్వ్యూ చేసే అవకా శాలు వచ్చాయి.1960లో ప్రారంభించిన వార్తలలోని వ్యక్తి అనే శీర్షికను మొదటి నాలుగు సంవత్సరాలు రోజువారీ శీర్షికగా ఆ



తరువాత వారంవారీ శీర్షికగా 1991 వరకు కొనసాగించి ఆ తరువాత వార్త పత్రికలో 2010 నాటికి 50 సంవత్సరాలు నిర్వహిం చిన ఘనత తుర్లపాటిదే. ఈ శీర్షికలో భాగంగా నాలుగు వేలకుపైగా వ్యక్తుల జీవిత రేఖాచిత్రాలు రచించారు. స్వాతం త్ర్య సమర యోధులు, జాతీయ వాదులు, ప్రముఖ వ్యక్తు లు దాదాపు 6 వేల జీవిత చరిత్ర లను రాసి, తెలుగు సాహిత్యంలో వ్యక్తుల జీవిత చరిత్రల రచయితగా ముద్ర వేసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో వేలాది సమావేశాలకు అధ్యక్షునిగా, దాదా పు 20 వేల సమావేశాల్లో వక్తగా ప్రసంగించారు.

1969లో నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీలో సభ్యునిగా కేంద్రం ప్రభుత్వం తుర్లపాటి నియమితులు అయినారు. నేషనల్ ఫిల్మ్ అడ్వై జరీ కమిటీలో, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డులో సభ్యుడిగా విధులు నిర్వర్తించారు. సుమారు మూడు దశాబ్దాల పాటు ఏపీ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించారు.
1989లో ముట్నూరి కృష్ణారావు నుంచి ఉత్తమ ఎడిటర్ అవార్డు పొందిన కుటుంబ రావు, 1990లో ఉత్తమ జీవిత చరిత్రల రచయితగా తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అవార్డు అందుకున్నారు. ఉపన్యాస కేసరి బిరుదు వరించింది. ఆంధ్రా విశ్వవిద్యాల యం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 1994లో కాశీనాథుని నాగేశ్వరరావు నుంచి ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందు కున్నారు. 1993లో గిన్నిస్ బుక్ అవార్డు, 1998లో అమెరికా నుంచి వరల్డ్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు పొందారు. 2002లో పద్మశ్రీ అవార్డు పొందారు. 2010 జూన్ 21 న ఆం ధ్రప్రదేశ్ గ్రంథలయ పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు.

తుర్లపాటి కుటుంబరావుకు పాత్రి కేయ వృత్తిలో సుదీర్ఘ అనుభవం ఉంది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు అనేక విషయాలపై విశ్లేషణలు చేశారు.జర్నలిస్టుగా, రచయి తగా, వ్యాఖ్యాతగా, సభ అధ్యక్షు డిగా, అను వాద ప్రసంగికునిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పాత్రికేయ వృత్తిలో విలువలను ఎప్పుడూ వదులు కోలేదు. జేబులో నిరంతరం "రాజీనామ పత్రం" పెట్టుకుని ఉండేవారని చెపుతారు.

87 సంవత్సరాల వయసులో 2021 జనవరి 11న విజయవాడలోని ఓ ప్రైవేటులో చికిత్స పొందుతూ, గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు.

తుర్ల పాటి గురించి ప్రముఖుల వ్యాఖ్యానాలు ఇలా ఉన్నాయి...

తుర్లపాటి కేవలం ప్రఖ్యాత జర్న లిస్టు మా త్రమే కాదు... మరెన్నో రంగాలలో ప్రతిభా వంతుడు" - కె.ఆర్. నారాయణన్ , భారత మాజీ రాష్ట్రపతి.

"గార్డియన్ ఆఫ్ తెలుగు" - రాజాజీ, భారత మాజీ గవర్నర్ జనరల్.

"పత్రికా నిర్వహణలో కుటుంబ రావు దిట్ట, సభా నిర్వహణలో దక్షుడు, జంకు గొంకూ లేకుండా మట్లాడే ఉపన్యాసకుడు"- ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు.

"ఆధునిక రాజకీయ జర్నలిస్టులలో అందె వేసిన చెయ్యి, యువతరానికి మార్గదర్శ కుడు"- నీలం సంజీవరెడ్డి, మాజీ భారత రాష్ట్రపతి.

"ప్రెస్, పిక్చర్, ప్లాట్ ఫారం - ఈ మూడు తుర్లపాటి చేతిలోని పదునైన ఆయుధాలు. ఆయన అంతగా రాణించడానికి ఇవే కార ణాలు."- వందేమాతరం రామ చంద్రరావు, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
సీనియర్, ఇండిపెండెంట్,
జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

# పుల్లూరు బండ జాతర ఘనంగా నిర్వహించాలి

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దు

**నరసింహ స్వామి వైభవం చాటేవిధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయండి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సూచన.. జాతర పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**



**సిద్దిపేట జనవరి 10,( నినాదం):** ప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రమైన సిద్దిపేట మండలం పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఈనెల 17నుండి 21వరకు జరిగే జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు. జాతర ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను,గోడపత్రికలను ఆయన హైదరాబాదులో శనివారం ఆవిష్కరించారు. పుల్లూరు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు పుల్లూరు దేవాలయ వంశ పారంపర్య అర్చకులు హరీష్ రావును కలిసి ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలను, గోడపత్రికను ఆవిష్కరించిన తర్వాత హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుల్లూరు బండ జాతరకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.ఈ జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండే గాక మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి స్వయంభూలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని అన్నారు. ఐదు రోజులపాటు ఘనంగా జరిగే ఈ జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, దైవ దర్శనానికి అవసరమైన క్యూ లైన్లు ఏర్పాటు,భక్తులకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే అక్కడే చికిత్స అందే విధంగా ఆరోగ్య శిబిరాన్ని, రక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయన చెప్పారు. సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించాలని రెండు డిపోల DM లకు ఆయన సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆయన సూచించారు. గత పదేళ్ల కాలంలో పుల్లూరు దేవాలయాన్ని సుమారు ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు కూడా చేసి పుల్లూరు బండ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే విధంగా భవిష్యత్తులో పనులు చేపడతామని హరీష్ రావు చెప్పారు ఈ కార్యక్రమంలో పుల్లూరు దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు,చిలుకమర్రి ఫణి కుమార్, రోహిత్ పుల్లూరు గ్రామ సర్పంచ్ లతా వెంకట్ సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాములు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం,కొత్తగొల్ల శ్రీనివాస్, కనకం మల్లేశం, రాజం, వార్డు సభ్యులు యోగేష్ కుమార్, కుంచం నాగరాజు, శ్రీనివాస్ యాదగిరి, శంకర్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు..

# పేదల పక్షాన నిలిచిన ప్రజా ప్రభుత్వం

**ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు**

- ఏడాదిలో ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతాం...
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 10 (నినాదం):** పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలే నిజమైన బలం అని రాష్ట్ర రెవె న్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.ఏదులాపురం మున్సిపా లిటీలో శనివారం విస్తృతంగా పర్యటించిన మంత్రి, పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హా ల్ పునరుద్ధరణ, బస్ షెల్టర్, జంక్ష న్ అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేస్తూ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని మరోసారి చాటారు.గత పాలకుల పాలనలో మౌలిక వసతులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజల కష్టాలు పట్టించు కోని పరిస్థితికి భిన్నంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి–సంక్షే మాన్ని సమాంతరంగా అమలు చేస్తు న్నామని మంత్రి విమర్శిం చారు.రాబోయే ఏడాది కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని, మున్నేరు వరదలతో ఇబ్బంది పడిన ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రిటై నింగ్ వాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని, రాజకీ యాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్ల మంజూ రుకు సిద్ధంగా ఉన్నామని తెలిపా రు.పేదల సంక్షేమమే ప్రజా ప్రభు త్వ ఆత్మ అని, ఇచ్చిన ప్రతి హామీ ని అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతామని రాబోయే ఎన్నికలలోప్రజలు అండ గా నిలవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరి నాధబాబు, జిల్లా నాయకులు బండి జగదీష్, అరెంపుల సర్పంచ్ బండి సతీష్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

### సాంకేతిక విప్లవంలో.... విద్యార్థులు సంసిద్ధులై.

# ఏఐలో ప్రపంచ స్థాయి గుర్తింపు తేవాలి

**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**






**జవహర్ నగర్, జనవరి 10 (నినాదం):** సాంకేతిక విప్లవంలో దేశ ప్రజలు జీవనం సాగిస్తున్నారని విద్యార్థులు నూతన టెక్నాలజీని సృష్టించి పరిపాలన సౌలభ్యం సులువయ్యేలా తయారు చేయాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు బిట్స్ విద్యార్థులు తెలంగాణకు తేవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ లోని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్లో బీజీఎమ్ 2026 సమ్మేళనం చైర్ పర్సన్ సాకూర్ ఆధ్వర్యంలో శనివారం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థుల కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రతి రంగంలో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ కొత్త పుంతలు తొక్కుతోందని ఏఐ తోనే మానవ మనుగడ ప్రయాణమవుతుందని తెలంగాణలో ఐటీ హబ్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించిందని అన్నారు .వ్యవసాయ రంగంలో ఏఐ ఇప్పటికే తోడైందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ రంగం ఇప్పటికే కొత్త పుంతలు తొక్కుతుందని దేశం మొత్తం ఏఐ ఆధారిత వ్యవసాయ రంగం వృద్ధి చెంది భవిష్యత్తులో మరో నూతన హరిత విప్లవం సాధిస్తుందని తెలిపారు. నేడు అనేక రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరిగిందని ప్రపంచం మొత్తం, ఈ రంగంలో ఇప్పటికే నవ పుంతలు తొక్కుతోందని తెలిపారు. త్వరలోనే మీసేవ కేంద్రాలలో అందించే సేవలను ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తున్నామని బిట్స్ పిలాని విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వాములు అయి సాంకేతికతను అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. బిట్స్ పిలాని విద్యార్థులు ఒక్క చోదక శక్తిగా తయారై ఇక్కడి ఆవిష్కరణల వ్యవస్థను మరింత బలోపితం చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్వీస్ లో ఉన్న 90 మంది బిట్స్ పూర్వ విద్యార్థులు, సీఈవోలు, బిట్స్ విద్యార్థులు, ప్రొఫెసర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భోగ భాగ్యాలకు నిలయాలు... భోగిమంటల వేడుకలు

**ఘనంగా శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో భోగి పండుగ వేడుకలు.. స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**





**జవహర్ నగర్ నగర్/ దమ్మాయిగూడ, జనవరి 10 (నినాదం):** భోగ భాగ్యాలకు నిలయాలు భోగిమంట వేడుకలని అంబరాన్నంటే సంక్రాంతి సంబరాలు పచ్చని పల్లె టూర్లలోని ప్రకృతి పంచిన భోగిపళ్ళతో భోగభాగ్యాలకు నిలయాలుగా భోగి పండుగ వేడుక లు నిలుస్తున్నాయని శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. దమ్మాయిగూడ శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగ వైభోగంగా శనివారం భోగి వేడుకలు జరిగాయి. సంక్రాంతి సంబరాలు విద్యార్థుల ఆటపాటలతో స్కూల్ ఆవరణలో ఈ భోగి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సంబురంగా జరుపుకునే పండుగగా, భోగి పండుగను భోగభాగ్యాలతో పచ్చని పైరు రాశులతో పచ్చని పసరికలతో వడ్లు వరికుప్పల తో జరుపుకునే నూతన సంవత్సర పండుగ అని ఈ పండుగ ఆనంద డోలికలకు నిలయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులను పూలు రేగుపళ్ళతో ముంచెత్తారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో కోలాహలంగా సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకలలో స్కూల్ ప్రిన్సిపల్ స్వప్న రెడ్డి ,మహేష్ గౌడ్, స్వర్ణలత, సోఫియా, ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ప్రజల జేబులు

# కొల్లగొట్టిన రాజాసాబ్

**తొలిరోజే 112 కోట్లు వసూళ్లు**

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.

# నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

**విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై**



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

NINADAM CINEMA



# నారీనారీ నడుమ మురారీ

## వీడియో సాంగ్ విడుదల

ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయనున్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.

# 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

**టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**



'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్



తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787